**ఏపీ మద్యం కేసు.. కీలక విచారణ**

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తున్న మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వారం జరగాల్సి ఉన్న కోర్టు విచారణ మరోసారి వాయిదా పడింది. బెయిల్ ఇవ్వాలని నిందితులు దాఖలు చేసిన పిటిషన్లపై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


**ఆ సమాచారం అంతా వాళ్లిద్దరి వద్దే**

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన, ప్రస్తుత బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను శుక్రవారం కాళేశ్వరం జ్యుడీషియల్ కమిషన్ విచారించింది. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి సమాచారం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్,


సూర్యాపేట | శనివారం | 07-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:89 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం..

# అడ్డుకుంటే ఊరుకోం


- ఆలేరులో రూ.1500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చామని వెల్లడి
- 60 కిలోల బంగారంతో యాదగిరిగుట్ట ఆలయ గోపురం నిర్మాణం
- బీఆర్ఎస్ అంటే 'దెయ్యాల రాజ్య సమితి' అని తీవ్ర విమర్శలు
- పార్టీలో దెయ్యాలు చేరారని ఆ పార్టీ నాయకురాలే చెప్పారన్న ముఖ్యమంత్రి


2

## సింధూ జలాల కోసం పాకిస్థాన్

# ఉక్కిరిబిక్కిరి..

- సింధూ జలాల ఒప్పందంపై పాకిస్థాన్ తీవ్ర ఆందోళన
- నిర్ణయాన్ని మార్చుకోవాలని భారత్‌కు నాలుగు లేఖలు
- మేలో ఒకటి, 'ఆపరేషన్ సిందూర్' తర్వాత మూడు లేఖలు
- పాక్‌లో తీవ్ర కరవు భయాలు.. చర్చలకు రావాలని వినతి


2

సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో పాకిస్థాన్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరుతూ పాకిస్థాన్ ఇప్పటివరకు నాలుగు సార్లు భారత్‌కు లేఖలు రాసింది. మే నెల ఆరంభంలో ఒక లేఖ పంపగా, 'ఆపరేషన్ సిందూర్' అనంతరం మరో మూడు లేఖలు పంపినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఈ లేఖలు పాకిస్థాన్ జలవనరుల శాఖ నుంచి భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు అందినట్లు సమాచారం.


2

## ఎన్ని కుట్రలు చేసినా కశ్మీర్

# అభివృద్ధి ఆగదు..

**శ్రీనగర్‌లో చారిత్రక చినాబ్ వంతెనను ప్రారంభించిన ప్రధాని మోదీ**

- పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావించిన ప్రధాని
- ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు
- భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్‌కు అధికారికంగా అనుసంధానం
- ఉగ్ర కుట్రలను సాగనివ్వం: కశ్మీర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరిక

జమ్ముకశ్మీర్, జూన్6,(నిజం చెపుతాం) జమ్ముకశ్మీర్ అభివృద్ధి ప్రస్థానంలో చినాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన ఒక కీలక మైలురాయి అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, కుట్రలు పన్నినా కశ్మీర్‌లో ప్రగతిని ఎవరూ నిలువరించలేరని ఆయన స్పష్టం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం తొలిసారిగా కశ్మీర్ లోయలో పర్యటించిన ప్రధాని, శుక్రవారం ఈ ప్రతిష్ఠాత్మక వంతెనను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, పహల్గామ్ దాడి ఘటనను, ఉగ్రవాదులకు బుద్ధి చెప్పిన 'ఆపరేషన్ సిందూర్'ను ఆయన గుర్తుచేశారు.

## బనకచర్ల ప్రాజెక్టుతో

# తెలంగాణకు అన్యాయం

- ఈ ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్ర మంత్రులకు లేఖలు రాశామని వెల్లడి
- బనకచర్లను తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని తేల్చిచెప్పిన మంత్రి
- కృష్ణా జలాల విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసిందని విమర్శలు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి


2

## జీ7 సదస్సుకు ప్రధాని

# మోదీకి ఆహ్వానం

- భారత్-కెనడా సంబంధాల్లో సానుకూల పరిణామం
- కెనడా ప్రధాని మార్క్ కార్నీ నుంచి మోదీకి ఫోన్ కాల్
- పరస్పర గౌరవంతో కలిసి పనిచేస్తామని ఇరు నేతల ప్రకటన
- ఈ నెలలో కనానాస్కిస్‌లో జీ7 సదస్సు


2

## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు

# హత్య బెదిరింపు


- పొరుగున ఉన్న ఘజియాబాద్ పీసీఆర్‌కు ఆగంతకుడి ఫోన్
- గురువారం రాత్రి 11 గంటలకు బెదిరించి, ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిన దుండగుడు
- సీఎం భద్రతను శుక్రవారం కట్టుదిట్టం చేసిన పోలీసులు


2

## న్యూజిలాండ్ లో

# కరోనా విజృంభణ

- న్యూజిలాండ్‌లో కోవిడ్-19, ఇతర శ్వాసకోశ వ్యాధులు తీవ్రం
- ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య గణనీయంగా పెరుగుదల
- మురుగునీటి పరీక్షల్లో బయటపడుతున్న కోవిడ్ వ్యాప్తి
- టీకా కార్యక్రమాలు ముమ్మరం చేసినా బూస్టర్ డోసులపై ప్రజల అనాసక్తి
- భారత్‌లోనూ స్వల్పంగా పెరుగుతున్న కోవిడ్ యాక్టివ్ కేసులు


2

## బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు

# సుప్రీంకోర్టు నోటీసులు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై రూ.25 వేల కోట్ల అవినీతి ఆరోపణల వ్యవహారం
- కాంగ్రెస్ నేత ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ
- కేటీఆర్‌కు అనుకూలంగా గతంలో హైకోర్టు తీర్పు... సుప్రీంలో సవాలు చేసిన సుగుణ
- నాలుగు వారాల్లో సమాధానం చెప్పాలని కేటీఆర్‌కు ధర్మాసనం ఆదేశం



హైదరాబాద్,జూన్6,(నిజం చెపుతాం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 వేల కోట్ల అవినీతికి పాల్పడిందంటూ గతంలో తీవ్ర ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆయనపై నమోదైన కేసులో ఈ పరిణామం చోటుచేసుకుంది.కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆ పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదైంది. అయితే, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువడింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఆత్రం సుగుణ సుప్రీంకోర్టు తలుపు తట్టారు. ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం, ఈ పిటిషన్‌పై ప్రతివాదిగా ఉన్న కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది..

# 132 కిలోల గంజాయి పట్టివేత



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 6 నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో భారీగా గంజాయి పట్టుబడింది. గొల్లగూడెం సీతారామ కెనాల్ బ్రిడ్జి వద్ద వాహన తనిఖీల్లో భాగంగా పోలీసులు 132 కిలోల గంజాయిను స్వాధీనం చేసుకున్నారు. ఈ మాదక ద్రవ్యం విలువ రూ. 66 లక్షల 20 వేల రూపాయలు ఉంటుందని అశ్వాపురం పోలీస్ అధికారులు తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం, అరెస్టు అయిన వ్యక్తి పల్లెపు పరుశురాములు సిద్దిపేట జిల్లాకు చెందినవాడిగా గుర్తించారు. గంజాయిని చింతూరు నుంచి మహారాష్ట్రలోని నాందేడకు కారులో తరలిస్తున్న సమయంలో ఈ సీజ్ జరిగింది. నిందితుడిని అరెస్టు చేసి, న్యాయవాదుల ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించామని అశ్వాపురం ఇన్స్పెక్టర్ తెలిపారు.పోలీసుల విజయవంతమైన ఈ తనిఖీకి ప్రజల నుంచి ప్రశంసలు లభించాయి. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామనివారు హెచ్చరించారు.

## ఎక్సైజ్ ఆధ్వర్యంలో భారీగా డిఫెన్స్,

# విదేశీ మందు పట్టివేత...

శేరిలింగంపల్లి, మే 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి పరిధిలోనీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ వారికి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం నాడు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మాతృశ్రీ నగర్లో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానం వచ్చిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా భారీగా డిఫెన్స్ మద్యంతో పాటు విదేశీ మద్యం పట్టుబడింది.



# సింధూ జలాల కోసం పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి..

మొదటిపేజీ తరువాయి..

సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో పాకిస్థాన్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరుతూ పాకిస్థాన్ ఇప్పటివరకు నాలుగు సార్లు భారత్‌కు లేఖలు రాసింది. మే నెల ఆరంభంలో ఒక లేఖ పంపగా, 'ఆపరేషన్ సిందూర్' అనంతరం మరో మూడు లేఖలు పంపినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఈ లేఖలు పాకిస్థాన్ జలవనరుల శాఖ నుంచి భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు అందినట్లు సమాచారం.సింధూ నదీ జలాలను నిలిపివేస్తే తమ దేశంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని పాకిస్థాన్ తన లేఖల్లో ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖల సారాంశంగా తెలుస్తోంది.భారత జలశక్తి మంత్రిత్వ శాఖ ఈ లేఖలను ప్రోటోకాల్ ప్రకారం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు సమాచారం. అయితే, "రక్తం, నీరు రెండూ కలిసి ప్రవహించలేవు" అని ప్రధాని నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో స్పష్టం చేసిన విషయం తెలిసిందే. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే కేవలం ఉగ్రవాదం, పీఓకే అంశాలపైనే ఉంటాయని భారత్ తేల్చిచెప్పింది.ఒప్పందం నేపథ్యం ఏమిటి?సింధూ నది, దాని ఉపనదుల జలాల పంపిణీ కోసం 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ మధ్య ఈ ఒప్పందం కుదిరింది. అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, సింధూ నదికి తూర్పున ప్రవహించే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్‌కు పూర్తి హక్కులు లభించాయి. అదే సమయంలో, సింధూ నదితో పాటు పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి.

# మోదీకి కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఫోన్ కాల్... జీ7 సదస్సుకు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

భారత్, కెనడా దేశాల మధ్య గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభన తొలగిపోయి, ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైనట్లు తెలుస్తోంది. కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో హయాంలో తీవ్రంగా దెబ్బతిన్న ఇరు దేశాల సంబంధాలు, ఆయన తర్వాత ప్రధాని పీఠమెక్కిన మార్క్ కార్నీ చొరవతో తిరిగి గాడిన పడుతున్నాయని స్పష్టమవుతోంది.ఈ నెలలో కెనడాలో జరగనున్న జీ7 శిఖరాగ్ర సదస్సుకు హాజరుకావాల్సిందిగా భారత ప్రధాని నరేంద్ర మోదీని మార్క్ కార్నీ స్వయంగా ఆహ్వానించడమే ఇందుకు నిదర్శనం. ఈ ఆహ్వానాన్ని స్వీకరించిన ప్రధాని మోదీ, కార్నీతో భేటీ కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.కెనడా ప్రధాని మార్క్ కార్నీ శుక్రవారం తనకు ఫోన్ చేశారని, ఈ సందర్భంగా ఆయనకు ఎన్నికల విజయం పట్ల అభినందనలు తెలిపి, జీ7 సదస్సు ఆహ్వానానికి ధన్యవాదాలు తెలియజేశానని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు."కెనడా ప్రధాని మార్క్ కార్నీ నుంచి ఫోన్ కాల్ రావడం సంతోషంగా ఉంది. ఆయన ఇటీవలి ఎన్నికల విజయానికి అభినందనలు తెలిపాను. కనానాస్కిస్‌లో జరిగే జీ7 సదస్సుకు ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశాలుగా, లోతైన ప్రజా సంబంధాలు కలిగిన భారత్, కెనడా పరస్పర గౌరవం, ఉమ్మడి ప్రయోజనాల ప్రాతిపదికన నూతనోత్సాహంతో కలిసి పనిచేస్తాయి. సదస్సులో మన భేటీ కోసం ఎదురుచూస్తున్నాను" అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి 17 వరకు జీ7 సమావేశాలు జరగనున్నాయి.

# శేరిలింగంపల్లి పరిధిలో ఎక్సైజ్ ఆధ్వర్యంలో భారీగా డిఫెన్స్, విదేశీ మందు పట్టివేత...



మొదటిపేజీ తరువాయి..



శేరిలింగంపల్లి, మే 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి పరిధిలోనీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ వారికి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం నాడు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మాతృశ్రీ నగర్లో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానం వచ్చిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా భారీగా డిఫెన్స్ మద్యంతో పాటు విదేశీ మద్యం పట్టుబడింది. ఈ మేరకు శేర్లింగంపల్లి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్ ఈ కేసు కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 5లక్షల విలువైన వాడు... 160 డిఫెన్స్ మరియు విదేశీ మద్యం ఏం.గాంధీ(65) తండ్రి వీరయ్య స్థానికంగా మాతృశ్రీ నగర్ లో నివాసం ఉంటున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలని దురాలోచనతో విదేశీ మద్యం తో పాటు డిఫెన్స్ మద్యం స్థానికులకు అమ్ముతుంటాడని ఆయన తెలిపారు. ఆ నిందితుని అదుపులోకి తీసుకొని మరింత లోతుగా విచారణ మొదలుపెట్టారు. పలు కోణాలలో ఎక్సైజ్ పోలీసులు ఆ నిందితుడిని విచారిస్తున్నారు.

# మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం.. అడ్డుకుంటే ఊరుకోం

మొదటిపేజీ తరువాయి..

నన్ను జైలుకు పంపిన వారిని గద్దె దించుతానని శపథం చేశానని, ఆ విధంగా తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆలేరు బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, "నాకు ఇతర కోరికలేమీ లేవు. నన్ను జైలుకు పంపిన వ్యక్తిని పదవి నుంచి తొలగించాలనుకున్నాను. పట్టుదలతో వారిని గద్దె దించడమే కాకుండా, ఆ కుర్చీలో కూడా కూర్చున్నాను. నా జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకున్నాను. ఇకపై మీ (ప్రజలు) లక్ష్యాలను నెరవేర్చడానికే ఒక సోదరుడిగా కష్టపడతాను. నన్ను జైల్లో పెట్టిన వ్యక్తిని పడగొడతానని జైలు నుంచి బయటకు వచ్చిన రోజే తొడగొట్టి చెప్పాను" అని గుర్తు చేసుకున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గంలో పర్యటించి, సుమారు రూ.1500 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. అదే సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి గురించి మాట్లాడుతూ, "యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు స్వేచ్ఛగా నిద్రించేలా, ఆటోలు యథావిధిగా నడిచేలా చర్యలు తీసుకుంటాం. యాదగిరిగుట్ట ఆలయ గోపురం నిర్మాణానికి 60 కిలోల బంగారం కేటాయించాలని నిర్ణయించాం. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో తెలంగాణలో యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వైటీడీఏ) ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను విశ్వవిద్యాలయ స్థాయికి అభివృద్ధి చేస్తాం" అని ముఖ్యమంత్రి వివరించారు."ఎవరు అడ్డుపడినా మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతాం. నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. దేశంలో సబర్మతి, గంగా నదులను ప్రక్షాళన చేయగలిగినప్పుడు, మూసీ నదిని ఎందుకు శుద్ధి చేయకూడదు?" అని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం బెంగళూరు, చెన్నై, ఢిల్లీ నగరాలతో పోటీ పడదని, టోక్యో, న్యూయార్క్ నగరాలతోనే పోటీ పడి అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. "బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నవారా నన్ను ప్రశ్నించేది? వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని చెప్పి అక్కడి ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు" అని ఆయన ఆరోపించారు.ప్రజలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాష్ట్ర బడ్జెట్ రూ.20 లక్షల కోట్లు ఉంటే, కేవలం రూ.2 వేల కోట్లతో పూర్తి చేయాల్సిన ఎస్సెల్బీసీ ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోయారు. పదేళ్లలో ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. యాదగిరిగుట్టలో అపచారాలకు పాల్పడినందుకే బీఆర్ఎస్ పరిస్థితి ఇలా తయారైంది. మీరు చేసిన పాపాల వల్లే ఈ దుస్థితి వచ్చింది" అని సీఎం అన్నారు."తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే స్వయంగా చెప్పారు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. అది డీఆర్ఎస్.. అంటే దెయ్యాల రాజ్య సమితి. ఈ కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటాను. ఇందుకు పార్టీ కార్యకర్తల పూర్తి సహకారం కావాలి" అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# న్యూజిలాండ్ లో కరోనా విజృంభణ

మొదటిపేజీ తరువాయి..

న్యూజిలాండ్‌లో ప్రస్తుతం కోవిడ్-19 మహమ్మారితో పాటు ఇతర శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు తీవ్ర స్థాయిలో విజృంభిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగినట్లు తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఈ వ్యాధుల వ్యాప్తి ఆందోళనకరంగా మారింది.జాతీయ వైద్య సలహా సేవా సంస్థ 'హెల్త్‌లైన్'కు ఫ్లూ వంటి లక్షణాలతో బాధపడుతున్న వారి నుంచి వస్తున్న ఫోన్ కాల్స్ సంఖ్య పెరిగిందని రేడియో న్యూజిలాండ్ (ఆర్ఎన్ జడ్) నేడు వెల్లడించింది. అయితే, గత ఏడాదితో పోలిస్తే ఈ కాల్స్ సంఖ్య కొంత తక్కువగానే ఉందని పేర్కొంది. దేశంలో ఈ ఏడాది అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సున్నా డిగ్రీల కంటే తక్కువకు పడిపోగా, దక్షిణ ద్వీపంలోని కొన్ని ప్రాంతాలు మంచుతో కప్పుకుపోయాయి.దేశంలో అత్యధిక జనసాంద్రత కలిగిన ఆక్లాండ్ ప్రాంతంలో, జూన్ 1తో ముగిసిన వారంలో తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో ఆసుపత్రుల్లో చేరిన వారి సంఖ్య 50 శాతానికి పైగా పెరిగింది. అయినప్పటికీ, మొత్తంమీద ఈ సంఖ్య గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే సమానంగానే ఉందని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా మురుగునీటి పరీక్షల ద్వారా కోవిడ్-19 కేసులు పెరుగుతున్నాయని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ రీసెర్చ్ వెల్లడించింది.ఈ పరిస్థితుల నేపథ్యంలో హెల్త్ న్యూజిలాండ్ స్పందించిందని, సిబ్బందిని పెంచడం, ఆసుపత్రుల్లో పడకల వినియోగాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దడం, టీకా కార్యక్రమాలను ముమ్మరం చేయడం వంటి చర్యలు చేపట్టినట్లు ఆర్ఎన్జెడ్ నివేదికను ఉటంకిస్తూ జిన్హువా వార్తా సంస్థ తెలిపింది. ఈ ఏడాది 10 లక్షల మందికి పైగా ఫ్లూ షాట్లు తీసుకున్నప్పటికీ, కేవలం 2,50,000 మంది మాత్రమే కోవిడ్-19 బూస్టర్ డోసులు తీసుకున్నారని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. వ్యాక్సిన్లపై ప్రజల్లో ఉన్న అపనమ్మకాలు, ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యల కారణంగా టీకా కార్యక్రమాలను వేగవంతం చేయడంలో సవాళ్లు ఎదురవుతున్నాయని నేషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ హెలెన్ స్టోక్స్-లాంపార్డ్ అంగీకరించినట్లు ఆర్ఎన్జెడ్ నివేదిక పేర్కొంది.ఇదిలా ఉండగా, భారత్‌లో కూడా కోవిడ్-19 కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. అరుణాచల్ ప్రదేశ్ మినహా దాదాపు అన్ని రాష్ట్రాల్లో యాక్టివ్ కేసులు నమోదవుతున్నాయి. జూన్ 6 ఉదయం 8 గంటల సమయానికి దేశవ్యాప్తంగా 5,862 యాక్టివ్ కేసులు ఉన్నాయని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో నాలుగు కొత్త మరణాలు నమోదయ్యాయి, అంతకు ముందు రోజు ఏడు మరణాలు సంభవించాయి.

# శ్రీనగర్‌లో చారిత్రక చినాబ్ వంతెనను ప్రారంభించిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి..

మన పొరుగున ఉన్న దేశం పర్యాటకానికి, మానవత్వానికి శత్రువులా వ్యవహరిస్తోంది. ఇక్కడి పర్యాటకాన్ని దెబ్బతీసి, పేదల జీవనోపాధిని దెబ్బతీయాలని చూస్తోంది" అని ప్రధాని అన్నారు. పహల్గామ్ దాడిలో ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన ఆదిల్ హుస్సేన్ అనే పోనీవాలాను ఆయన స్మరించుకున్నారు. "కుటుంబ పోషణ కోసం కష్టపడే ఆదిల్ హుస్సేన్‌ను కూడా ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై మా పోరాటం ఆగదు. పాకిస్థాన్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు తిప్పికొడుతూనే ఉంది. ఉగ్ర కుట్రలకు మేం దీటుగా సమాధానమిస్తున్నాం" అని మోదీ తెలిపారు."కశ్మీర్‌లో పర్యాటకాన్ని నాశనం చేయాలనే దురుద్దేశంతో, దేశంలో అలజడి సృష్టించాలనే లక్ష్యంతోనే పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయకుల ప్రాణాలు తీశారు. దీనికి ప్రతీకారంగానే 'ఆపరేషన్ సిందూర్' ద్వారా మన సత్తా ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను మన బలగాలు నేలమట్టం చేశాయి. పాక్ నాయకత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు చేసినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరు" అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.ఇంజినీరింగ్ అద్భుతం చినాబ్ వంతెనఈఫిల్ టవర్ కంటే ఎత్తైన చినాబ్ వంతెనను మనం నిర్మించుకున్నాం. ఇది భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి, సంకల్పానికి ప్రతీక" అని ప్రధాని కొనియాడారు. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం ఒక ప్రధాన పర్యాటక ఆకర్షణగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఈ వంతెన నిర్మాణంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. అయినప్పటికీ, మాతా వైష్ణోదేవి ఆశీస్సులతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో కశ్మీర్ కూడా భారత రైల్వే నెట్‌వర్క్‌తో పూర్తిగా అనుసంధానమైంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రైలు ప్రయాణం అనేది ఇప్పుడు వాస్తవరూపం దాల్చింది. ఈ రోజు కోసం ఎన్నో తరాలు ఎదురుచూశాయి" అని ప్రధాని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఓ ఆసక్తికర విషయాన్ని ప్రధాని పంచుకున్నారు. "సీఎం ఒమర్ అబ్దుల్లా గారు 8వ తరగతి చదువుతున్నప్పటి నుంచే ఈ ప్రాజెక్ట్ గురించి కలలు కన్నారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం ఆ కలను నెరవేర్చింది" అని మోదీ తెలిపారు. ఈ వంతెన ప్రారంభోత్సవం కశ్మీర్ అభివృద్ధిలో నవశకానికి నాంది పలుకుతుందని ఆయన అన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు తీవ్ర అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు అంతర్రాష్ట్ర జలవివాదాల పరిష్కార నిబంధనలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ మార్గదర్శకాలకు, అపెక్స్ కౌన్సిల్ ఆదేశాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని ఆయన తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఈ అంశంపై తమ అభ్యంతరాలను వివరిస్తూ కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు ఇప్పటికే లేఖలు రాశామని మంత్రి తెలిపారు.కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్‌తో జరిపిన సంప్రదింపుల గురించి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరిస్తూ, "ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రతిపాదనలు తమ వద్దకు రాలేదని, ఒకవేళ వస్తే అన్ని నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్ట ప్రకారమే ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు" అని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ఉల్లంఘనలను తాము రాసిన లేఖల్లో సమగ్రంగా వివరించామని తెలిపారు. చట్టవిరుద్ధమైన పనులకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని తాము భావించడం లేదని, ఒకవేళ తెలంగాణకు అన్యాయం జరిగితే మాత్రం ఎంతవరకైనా పోరాడతామని హెచ్చరించారు. "తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేస్తాం. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని మంత్రి ఉద్ఘాటించారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ విషయంలో చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఆయన కోరారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా 724 టీఎంసీలు కాగా, బీఆర్ఎస్ హయాంలో 1,254 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతుంటే గత ప్రభుత్వం సహకరించింది" అని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం చేసిన వృధా ఖర్చును ఇతర కృష్ణా బేసిన్ ప్రాజెక్టులపై పెట్టి ఉంటే అవన్నీ పూర్తయ్యేవని అభిప్రాయపడ్డారు."తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్ల రూ.68 వేల కోట్ల అదనపు భారం పడింది. ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా?" అని ఆయన ప్రశ్నించారు.

# ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు హత్య బెదిరింపు

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. దాంతో, అధికారులు అప్రమత్తమయ్యారు. ఆమె భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. పొరుగున ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ నగర పోలీసు కంట్రోల్ రూమ్‌కు (పీసీఆర్) గురువారం రాత్రి ఓ ఆగంతకుడు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడినట్లు ఓ అధికారి వెల్లడించారు.ఘజియాబాద్ నగర డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సిటీ) తెలిపిన వివరాల ప్రకారం, గురువారం రాత్రి 11 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి పీసీఆర్‌కు ఫోన్ చేసి, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపుతామని బెదిరించాడు. ఆ తర్వాత వెంటనే తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశాడు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన ఘజియాబాద్ పోలీసులు, తమ అంతర్రాష్ట్ర సమన్వయ విభాగం ద్వారా ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించారు.బెదిరింపు కాల్ వచ్చిన ఫోన్ నంబరుకు చెందిన సిమ్ కార్డు యజమానిని టెలికాం సంస్థ సహకారంతో గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. అయితే, గురువారం రాత్రి 11 గంటల నుంచి ఆ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో, నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ బెదిరింపు నేపథ్యంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తా భద్రతా వలయాన్ని పటిష్టం చేయడంతో, ఆమె బహిరంగ కార్యక్రమాలు, ప్రజలతో సమావేశాలపై ఈ ప్రభావం చూపే అవకాశం ఉందని తెలుస్తోంది.ఢిల్లీ ముఖ్యమంత్రులపై ఇలాంటి బెదిరింపులు, దాడులు జరగడం కొత్తేమీ కాదు. గతంలో కూడా పలుమార్లు ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. 2019లో, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఓ ఆటోరిక్షా డ్రైవర్ చెంపదెబ్బ కొట్టారు. ఎన్నికల హామీలు నెరవేర్చలేదనే కోపంతో ఆ వ్యక్తి ఈ దాడికి పాల్పడ్డాడు. అంతకుముందు, 2016లో ఢిల్లీలోని ఛత్రసాల్ స్టేడియంలో జరిగిన ఓ అధికారిక కార్యక్రమంలో కేజ్రీవాల్‌పై కొందరు నల్ల సిరా చల్లారు. నగరంలో సీఎన్‌జీ వాహనాలకు స్టిక్కర్ల జారీ చేయడంలో కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ పంజాబ్‌కు చెందిన ఓ సంస్థకు చెందిన మహిళ ఈ దాడి చేసింది. అప్పుడు కేజ్రీవాల్ తన ప్రభుత్వం అమలు చేసిన "సరి-బేసి" వాహన నియంత్రణ విధానం విజయంపై బహిరంగ సభలో ప్రసంగిస్తున్నారు.

# జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాటకార్యక్రమం

**- ప్రభుత్వ బడిలో ఉచితంగా పాఠ్య పుస్తకాలు ,నోట్ బుక్కులు, మధ్యాహ్నబోజనము.స్కూల్ డ్రెస్, ప్రభుత్వం అందచేస్తోంది.**

**- ప్రభుత్వ బడిలో కార్పొరేట్ బడులకు ధీటుగా వసతులు.**

**- ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థి మరొక కొత్త విద్యార్థి చేరే విధంగా కృషి చేయాలి.- - పాపి రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు**



డిండి జూన్ 06 నిజంచెపుతాం :డిండి మండల కేంద్రంలోనీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం జూన్ 06 న బడిబాట కార్యక్రమం లో భాగంగా గ్రామసభ 2025-26 నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపధ్యాయులు పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ బడులలో అన్నివసతులను కల్పిస్తుంది కాబట్టి మీ పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వ బడిలోనే చదివించండి. ప్రభుత్వ బడులలో కార్పొరేట్ బడులకు దీటుగా ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని, ప్రభుత్వ బడులలో చదివితే స్కిల్స్ అభివృద్ధి చెందుతాయని అందరి సహకారంతో మన ఊరు మనబడి ని అభివృద్ధి చెందడానికి గ్రామ ప్రజలు తల్లిదండ్రులు నాయకులు మీరందరూ కృషి చేస్తారని కోరారు. ప్రభుత్వ బడులలో చదివిన వారే అత్యున్నత పదవులలో ఉద్యోగాలలో స్థిరపడి ఉన్నారని అన్నారు.కార్పొరేట్ బడులలో లక్షలకు లక్షలు ఫీజులు పోసి వాళ్ళ డాం బాచారానికి ఆకర్షితులై చేర్పిస్తున్నారు తప్ప అక్కడ చదువు ఏమీ ఉండదని ప్రభుత్వ బడులలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధన చేస్తారని, సమాజంలో అంతరాలు లేని విద్య ఏర్పడాలంటే పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చదవడం ద్వారా అది సాధ్యపడుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వబడులలో విద్యార్థులను చేర్చి ప్రభుత్వ బడులు అభివృద్ధి చెందేందుకు దోహదపడాలని ఆయన కోరారు. %ఝుఎష్ట్ర శీఅవ ఝ్ఎష్ట్ర శీఅవ%( ఒక్కొక్కరు ఒక్కొక్కరిని పట్టుకుంటారు) అనే నినాదంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొంతమంది ప్రభుత్వ బడిలో పిల్లలను చదివిస్తే నామోషిగా ఫీల్ అవుతున్నారని, విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న, ఉన్నతమైన స్థానాలలో ఉండాలని, ఉన్నత స్థాయి ఉద్యోగాలు ఉద్యోగులుగా స్థిరపడాలన్న ప్రభుత్వ బడులే దోహదపడతాయని అందుకే మీరు మీ చుట్టుపక్కల ఉన్న పిల్లలను (విద్యార్థులను) ప్రభుత్వ బడులలో చేర్పించి వాళ్ళ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తారని, మరియు ప్రభుత్వ బడులు మూతపడకుండా మీ శ్వాసక్తుల కృషి చేస్తారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను విద్యార్థుల తల్లిదండ్రులను సమబాన సంఘం వాళ్ళని, ఆశా వర్కర్లను, ఉపాధ్యాయులను కోరారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధ మల్ల రామారావు మాట్లాడుతూ బడుగు బలహీన పేద విద్యార్థులకు లకు కార్పొరేట్ విద్య అందరి ద్రాక్షగా మారింది అని , లక్షలు ఫీజులు పోసి అక్షరాలను కొనుక్కుంటున్నామని, ప్రవేట్ బడులలో డబ్బులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని చదువులకు కాదని, వాళ్ల ఆర్భాటాలను చూసి మోసపోవద్దని, ప్రభుత్వం ప్రభుత్వ బడులలో అన్ని సకల సౌకర్యాలను నాణ్యమైన విద్యను అందిస్తుందని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన చేస్తారని సమాజంలో గౌరవం అత్యున్నత హోదా ఉద్యోగాలు రావాలన్నా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి చదివించాలని మీ పిల్లల భవిష్యత్తుకు బంగారబాటలు వేయాలని ఈ సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులను కోరారు. మరియు మిగతా ఉపాధ్యాయులు తమ విలువైన సమాచారాన్ని అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, మండల పరిష త్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, గ్రామ పంచాయతీ సెక్రటరీ అంజయ్య, సీనియర్ సలహాదారులు ( ఉపాధ్యాయులు) శేఖర్ రెడ్డి, తిరుపతయ్య, సత్యనారాయణ, ఎం , సుజాత, కే ధనమ్మ, బుజ్జి రాణి, షాహిన్ ,రహమతుల్లా, సందీప్, ఆంజనేయులు, ఏటి కృష్ణ, లింగమయ్య, మహమ్మద్ జహంగీర్, గుర్రం సురేష్, బల్మూల ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్..

డిండి జూన్ 06 నిజంచెపుతాం : డిండి మండలం సింగరాజుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన తృతీయ బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామ సంస్కృతికి ప్రతి బింబం నాభిశిల ఉత్సవం అని ఆయన అన్నారు.గ్రామ ప్రజలను సంరక్షించే పొలిమేర దేవతలను ఈ సందర్భంగా పూజించు కోవడం శుభదాయకమని అన్నారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ప్రతి రూపం నాభిశిల. వేల సంవత్సరాలుగా గ్రామ నిర్మాణంలో అత్యంత పవిత్రంగా పూజించే ఆది దేవుడి ప్రతి రూపం నాభిశిలని అన్నారు.ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# వలిగొండలో బడిబాట కార్యక్రమం...

వలిగొండ జూన్ 6 (నిజం చెపుతాం)బడిబాటలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పట్టణంలోని బీసీ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, జంగాల కాలనీ, పాత ఎమ్మార్వో ఆఫీస్, కిలానగర్ ఎస్సీ కాలనీ మొదలగు ప్రాంతాలలో పర్యటించి విద్యార్థులను, తల్లిదండ్రులను కలిసి స్థానికంగా ఉండే ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ భాస్కర్, ఉపాధ్యాయులు నాగేందర్, సైదా రెడ్డి, శ్రీనివాస్, విజయనిర్మల, వెంకటేశ్వర్లు, స్వామి, లక్ష్మి, కవిత, చంద్రకళ, మల్లేశం, జిలాని, స్వామి రాజ్, వెంకటేశం, శివాజీ, లింగయ్య, శారద, నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# శ్రీ కనక దుర్గా అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్

ఆలేరు జూన్ 6 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ కనక దుర్గామాత పదవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఆలేరు ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని ఆ అమ్మవారిని కోరుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్ ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు.వారి వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ బేతి రాములు,మాజీ పట్టణ వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు పాశికంటి శ్రీనివాస్,పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుతాటి అంజన్ కుమార్,బిక్షమయ్య గౌడ్ యువసేన అధ్యక్షులు ఎండి.గోరెమియ,ఎండి.ఫయాజ్, మోర్తల సంతోష్ రెడ్డి, గంగదారి సుధీర్,కాసుల శశి ప్రీతం తదితరులు పాల్గొన్నారు.



# కల్లుగీత కార్మిక సంఘం నాయకుల ముందస్తు అరెస్టు

ఆలేరు జూన్ 6 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో శుక్రవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు.ఇందులో భాగంగా కల్లుగీత కార్మిక సంఘం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ లు చేయడం జరిగింది.అరెస్ట్ అయిన వారిలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బైరి మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు.యాదాద్రి జిల్లా లో పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా బాధితులకు అందించాలని,ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీ మోకులు అందించాలని డిమాండ్ చేశారు.ప్రతి గీత కార్మికుడికీ రూ.4000/- రూ.5 లక్షల వచ్చేలా గీతన్న భీమా పథకం వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అరెస్టు అయినవారిలో కొలనుపాక గౌడ సంఘం అధ్యక్షులు మాసాపేట రాజు గౌడ్,సాయిగూడెం గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు భీమగాని నర్సింలు గౌడ్,బైరి కాలేందర్ గౌడ్,దూడల సాగర్ గౌడ్,ఈరసారపు ఆంజనేయులు గౌడ్,మిట్టపల్లి సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**-ప్రజా పాలన కాదు నిర్బంధాల పాలన.. సట్టు తిరుమలేష్**

రాజపేట,జూన్6(నిజంచెపుతాం)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుర్కపల్లి పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా టిఆర్ఎస్ నాయకుల నిరసన వ్యక్తం చేసే అవకాశం ఉందన్న సమాచారంతో రాజపేట మండలంలో పలువురు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులను తెల్లవారుజామున 4 గంటల నుండి ముందస్తు అరెస్టు చేసి నిర్బంధించడం ప్రజాస్వామ్యంలో గొడ్డలి పెట్టని,రాష్ట్రంలో ప్రజాపాలనాన అని చెప్పి కాంగ్రెస్ నిర్బంధల పాలన చేస్తుందని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని విమర్శించారు.



అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, జలసాధన కన్వీనర్ జశ్వంత్, మాజీ సర్పంచ్ లు గోపాల్ రెడ్డి, కరుణాకర్ నాయకులు పల్లె సంతోష్, ప్రవీణ్ బాలకృష్ణ,ఎమ్మా భాస్కర్ తదితరులు ఉన్నారు

# మంత్రివర్గంలో మాదిగలకు స్థానం కల్పించాలి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ**

చౌటుప్పల్,జూన్6 (నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావాలని ఉద్యమం చేసి జైలుకు వెళ్లిన వారిలో ఆత్మ బలిదానాలు చేసుకోని త్యాగాలు చేసిన వారిలో అత్యధికంగా మాదిగ బిడ్డలే ఉన్నారన్నారు.ఆనాటి ఇందిరా గాంధీ కాలము నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీని కాపాడిన వారిలో మొదటి భాగంలో మాదిగలే ఉన్నారని,ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇట్టి విషయాలను గమనించి మంత్రివర్గంలో ఇప్పటికైనా అవకాశం కల్పించాలన్నారు.ఈ రాష్ట్రంలో మాలలకే 2 పదవులు ఇచ్చింది.ఇంకో పదవి ఇస్తా అని పబ్లిక్ సిటీ చేస్తుందని,పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలను ఎంత మోసం చేసిందో తెలిసిన విషయమే.ఈ రాష్ట్రంలో అత్యదిక జనాభా కలిగిన మాదిగలకి మంత్రి పదవి ఇవ్వాలని, లేనియెడల మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగారాష్ట్రవ్యాప్త ఉద్యమానికి ఎమ్మార్పీఎస్ శ్రీకారం చుడుతుందని హెచ్చరిస్తున్నామన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

శాలిగౌరారం జూన్ 6( నిజం చెపుతాం)2025 2026 విద్యా సంవత్సరం బడిబాట మొదటి రోజు శాలిగౌరారం మండలం ఎన్జీ కొత్తపల్లి గ్రామంలో మా ఊరు మా బడి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు చేపట్టినకార్యక్రమము లొ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎండి రఫీ గారు జాతీయ మానవ హక్కుల మండలి ఎన్ హెచ్ ఆర్ సి ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ వీపురి పరంకుశం గారు గ్రామ కార్యదర్శి అనిల్ గారు ఉపాధ్యాయులు ఇందిరా కమిటీ సభ్యులు అంగన్వాడీ టీచర్స్ గ్రామ పెద్దలు యువకులు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది ప్రవేట పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన బోధించడం జరుగుతుంది మధ్యాహ్న భోజన పథకం గుడ్లు బుక్స్ స్కూల్ డ్రెస్సులు ప్రభుత్వపరంగా ఉచితంగా పంపిణీ జరుగుతుంది ప్రభుత్వంగా ఉచితపదికాలు ఆశించే మనం ప్రభుత్వంఉచిత విద్యాబోధన కార్యక్రమం చేస్తున్న మనం పంపటం లేదు ప్రతి ఒక్కరూ ఆలోచించి మన ఊరు మనబడి మన పాఠశాలలో మన పిల్లలు చేర్పించాలని ప్రజలను కోరటం జరిగినది అవగాహన కల్పించడం జరిగినది



# కళ్యాణ లక్ష్మి మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..





చౌటుప్పల్,జూన్6 (నిజం చెపుతాం) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని లక్కారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వారి ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామలకు మరియు మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు చౌటుప్పల్ తహసిల్దార్ మీరాబాయి,ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మరియు మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ చేతుల మీదుగా 40 కళ్యాణ లక్ష్మి మరియు38 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్,మొగుదాల రమేష్ గౌడ్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు,మాజీ కౌన్సిలర్లు,ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మరుంధతి దేవి(మద్దెలమ్మ) దేవాలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం

సంస్థాన్ నారాయణపురం,జూన్6,(నిజం చెపు తాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పద్మశాలి కుల సంఘం వారిచే శ్రీ శ్రీ మరుంధతి దేవి,(మద్దెలమ్మ),దేవాలయ నిర్మాణము మండల కేంద్రంలోని ఫలక్నామ గుట్ట ఆవరణలో నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం అధ్యక్షులు సురపె ల్లి జనార్ధన్,కమిటీ,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగింది. ఈ మద్దెలమ్మ దేవత మహిమ చూసినట్లయితే ఊరిలో కరువు,తీవ్ర వర్షాభావ పరిస్థితులు,కరువు కాటకాలు ఏర్పడినప్పుడు మద్దెలమ్మ దేవతను ఆరాధించినట్లయితే కరువుకాటకాల నుండి విముక్తులమై,రైతులకు పాడిపంటలు అధిక సంఖ్యలో వృద్ధి చెందాయని పెద్దలు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో దువ్వ అంజయ్య,వంగరి రఘు,దోర్నాల బిక్షపతి,పత్రికా విలేఖరి సింగం కృష్ణ,సురపల్లి వెంకటేశం,(లఫ్లీ),గంజి వేణు,దోర్నాల శ్రీనివాస్,విడం జనార్ధన్,సురపల్లి వెంకటేశం,పగిడిమర్రి విష్ణు,సురపెల్లి జవహర్,సోలాపురం కృష్ణ దాస్,సోలాపురం నారాయణ,గోశిక స్వామి,చిలుకూరి శ్రీనివాసులు,గ్రామ ప్రజలు,భక్తులు,తదితరులు, పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం

**- పాల్గొన్న ఓబీసీ మండలాధ్యక్షులు గణం అంజయ్య**

సంస్థాన్ నారాయణపురం, కొత్తగూడెం,జూన్6,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం లో భాగంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులు గణం అంజయ్య,ఆధ్వర్యంలో లబ్ధిదారులు కొండూరు పారిజాత,మహాదేవి, పలు కుటుంబాల ఇంటి నిర్మాణ శంకుస్థాపన,భూమి పూజ,కార్యక్రమము జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం పేదల పాలిట వరమని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బాలగోని మల్లేష్,రాచకొండ శ్రీనివాస్,బాలగోని గోపాల్,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు .

# అంగన్వాడి కేంద్రంలో బడిబాట

వలిగొండ జూన్ 6 (నిజం చెపుతాం) మండల పరిధిలోని చిత్తాపురం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రెండున్నర సంవత్సరాల నుంచి ఐదేళ్లలోపు బడి ఈడు పిల్లల్ని తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ వెంకటరమణ, సూపర్వైజర్ బాలమణి పాల్గొని మాట్లాడుతూ చిన్నారులకు మానసిక, శారీరక వృద్ధి, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారం, ఆటపాటలతో కూడిన విద్య, సామూహిక అక్షరాభ్యాసాలు, పాలు, గుడ్డు, ఒక పూట సంపూర్ణ ఆహారం అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్నామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంజుల, ఆశ వర్కర్ కవిత, గ్రామపంచాయతీ సెక్రటరీ జలంధర్ రెడ్డి, ప్రీస్కూల్ తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి సేవలో మంత్రి దామోదర రాజనర్సింహ

యాదగిరిగుట్ట,జూన్6(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని శుక్రవారం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సందర్శించి స్వామివారి దర్శించుకున్నారు. అర్చకులు,ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ప్రధాన ఆలయంలో స్వయంభుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా ఈవో వెంకట్రావు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. మంత్రితోపాటు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ స్వామివారి దర్శించుకున్నారు.



# ఈద్గాలో బక్రీద్ పండుగ ప్రత్యేక ప్రార్థనల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు

హుజూర్ నగర్ జూన్ 6 నిజం చెపుతాం న్యూస్ బక్రీదు పండుగ ప్రత్యేక ప్రార్థనలు ఈద్గాలో రేపు ఉదయం 9 గంటలకు నిర్వహించబడుతుంది అని ముఫ్తీ మహమ్మద్ గౌసొ ద్దీన్ తెలిపినారు దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు అతి ముఖ్యమైన పండుగలలో రంజాన్ పండుగ తర్వాత వచ్చే బక్రీదు (ఈదుల్ అజ్ హా) పండుగను పురస్కరించుకొని హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని లింగగిరి రోడ్డు లో గల ఈద్గాలో బక్రీదు పండుగ ప్రత్యేక ప్రార్థనలకు వచ్చే ముస్లింలకు అసౌకర్యం కలగ కుండా హుజూర్ నగర్ ముస్లిం మైనార్టీ నాయకులు ఉస్మానియా మస్జీద్ వక్ఫ్ మాజీ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ షేక్ బిక్కన్ హాజీ అబ్దుల్ మజీద్ ఎండి అజీజ్ పాషా లు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. పార్కింగ్ మంచినీటి వసతి ఖబరస్తాన్ లను పరిశీలించి మున్సిపల్ కమిషనర్ గారితో పోలీస్ శాఖ ఎస్సై తో మాట్లాడి బక్రీదు ప్రార్థనలకు వచ్చే ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు



చేయాలన్నారుహుజూర్ నగర్ లోని ఈద్గాలో బక్రీదు పండుగ ప్రత్యేక నమాజు శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహించబడుతుందని చుట్టుపక్కల గ్రామాల, హుజూర్ నగర్ పట్టణ ముస్లింలు సమయపాలన పాటించి బక్రీదు పండుగ నమాజుకు హాజరుకావాలని ఉస్మానియా మస్జిద్ ముఫ్తీ మహమ్మద్ గౌసుద్దీన్ కోరారు.

# జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల బడి-బాట కార్యక్రమం





**- ప్రత్యేకంగా పాల్గొన్న తాసిల్దార్ సైదులు.**

నేరేడుచర్ల జూన్, 6(నిజం చెపుతాం న్యూస్):పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలోభాగంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన పాఠశాలలో శుక్రవారంసమన్వయ సమావేశం నిర్వహించారుముఖ్య అతిథిగా తాసిల్దార్ ఎస్ సైదులు, అతిథులుగా ఏ.ఏ.పి.సి. సభ్యులు పట్టణపురప్రముఖులు కొణతం చిన్న వెంకటరెడ్డి, ధనుంజయ నాయుడు, కొదమగుండ్ల నగేష్, వాసా కరుణాకర్, శ్రీను,సమభావన సంఘ ప్రతినిధులు, అంగన్వాడి టీచర్లు,మెప్మా ఆర్పిలు, తల్లిదండ్రులు,యువకులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనిన ఇట్టి సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని,అనుభవజ్ఞులు అంకితభావం కలిగిన ఉపాధ్యాయుల బోధన, క్రమశిక్షణ, క్రీడలు, సాంస్కృతిక అంశాలయందు అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నారని ప్రభుత్వం అనేక వసతులు సదుపాయాలు విద్యార్థులకు కల్పిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు తదనంతరము పట్టణ పురవీధుల్లో నిర్వహించిన బడిబాట భారీర్యాలీనందు ప్రముఖ డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ బృందం డప్పుకళాప్రదర్శన అందర్నీ అలరించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వెంకట్ రెడ్డి,బాలునాయక్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, నాగమణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# అంగన్వాడీ సెంటర్‌లో నేడు బడిబాట ర్యాలీ కార్యక్రమ





నేరేడుచర్ల జూన్, 6(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల ఆరో అంగన్వాడీ సెంటర్ లో శుక్రవారం రోజు బడి బాట ప్రారంభం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. పర్యావరణ దినోత్సవం సందర్భంగా అంగన్వాడి టీచర్ మొక్కల నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వై. సరిత ఆయా పద్మ, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8వ తేదీన జరగనున్న సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**- సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

నేరేడుచర్ల జూన్, 6(నిజం చెపుతాం న్యూస్):ఈనెల 8వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఈనాడు కార్యాలయం ఎదురుగా ఉన్న రితిక ఇన్ బ్యాంకిట్ హాల్ నందు జరగనున్న సిపిఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు ఆయన నేరేడుచర్ల మండలంలోని బోడలదిన్నె గ్రామంలో జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల చేసారు ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, కత్తి కుమార్ రెడ్డి,టి శివ కోటిరెడ్డి,వెంకన్న పాల్గొన్నారు

# బీసీ సంక్షేమ సంఘం 3వ వార్డ్ అధ్యక్షుడి నియామకం

హుజూర్ నగర్ జూన్ 6 నిజం చెపుతాం న్యూస్ నియామక పత్రం అందజేసిన నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలోని 3వ వార్డు అధ్యక్షుడిగా వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు శుక్రవారం పట్టణంలోని బీసీ భవన్ లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఎత్తివేయాలని 10 శాతం ఉన్న ఓసీలలో ఆర్థికంగా వెనుకబడిన వారు ఐదు శాతం మాత్రమే ఉంటారని, ఐదు శాతం ఉన్నవారికి 10 శాతం రిజర్వేషన్, 56% ఉన్న బీసీలకు 27% రిజర్వేషన్ ఇవ్వటం వల్ల బీసీలు త్రీవంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది అన్నారు. బీసీలకు జరుగుతున్న నష్టాన్ని వివరిస్తూ బీసీ వర్గాలను క్షేత్రస్థాయిలో చైతన్య పరచవలసిన బాధ్యత బీసీ నాయకత్వంపై ఉందన్నారు. అందులో భాగంగానే వార్డుల వారిగా కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు,




మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, గోపాలపురం గ్రామ అధ్యక్షులు కాలువ వెంకటేశ్వరరావు, మర్రిగూడెం గ్రామ అధ్యక్షులు, కడియాల అశోక్ , హుజూర్నగర్ వార్డు అధ్యక్షులు కొత్తూరి బ్రహ్మాచారి, బండి నాగేశ్వరరావు, శెట్టి శ్రీనివాస్, వేముల అఖిల్, కర్నే కృష్ణ, గంజి శివ, అనీఫ్ , ఉప్పతల లక్ష్మణ్, కొట్టు శేఖర్, ఓరుగంటి మధు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలపై దరఖాస్తుల సేకరణ నిరంతర ప్రక్రియగా కొనసాగించాలి సిపిఎం డిమాండ్

హుజూర్ నగర్ జూన్ 6 నిజం చెపుతాం న్యూస్ రెవెన్యూ గ్రామాలలో భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై స్వీకరిస్తున్న దరఖాస్తులను నిరంతర ప్రక్రియగా కొనసాగించి దరఖాస్తులను స్వీకరించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ కోరారు శుక్రవారం హుజూర్నగర్‌బీ మండలం అమరవరం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులో కొందరు రైతులు



సమయానికి దరఖాస్తులు ఇవ్వలేక పోయారని అలాంటి వారి కోసం రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున గ్రామాలలోని రైతులు భూ సమస్యలపై ఇచ్చే దరఖాస్తులను స్వీకరించేందుకు మరో అవకాశం ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ నాగార్జున రెడ్డికివినతి పత్రం రైతులు పెట్టుకున్న దరఖాస్తులను అందించారు ఈ కార్యక్రమంలో బాల సైదులు వీరస్వామి నాగమణి రాములు సైదులు తదితరులు పాల్గొన్నారు సమస్యల పరిష్కారం కోసం ఎదిరి చూస్తున్న రైతులు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## కేజికేస్ జనగాం జిల్లా కమిటీ సభ్యునికి ఘణ సన్మానం

జనగాం జిల్లా జూన్ 05(నిజం చెపుతాం) తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జనగాం జిల్లా కమిటి సబ్యుడు లింగాలఘనపురం మండల అద్యక్షుడు బస్వగాని మహేందర్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం రోజున జనగాం జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు బైరగోని వెంకటయ్య, బుషీగంపల సమ్మయ్య, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్,మధు,మహేష్ గౌడ్ మహేందర్ గౌడ్ నీ శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించడం జరిగింది అని జనగాం జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగాని శ్రీనివాస్ విలేకర్లకు తెలియజేసారు.



## ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలను పెంచుకోవచ్చు

జన్నారం , జూన్ 06 , (నిజం చెపుతాం న్యూస్): ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలను పెంచవచ్చని జన్నారం మండల ఈజీఎస్ ఏపీవో రవీందర్ అన్నారు.గురువారం మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉపాధి హామీ నిధులతో కార్యదర్శి రమేష్ నిర్మింపచేసిన ఇంకుడు గుంతను పరిశీలించారు. పంచాయతీ భవనంపై పడే వర్షపు నీటిని వృధా కాకుండా , ఒడిసిపట్టే విధంగా నిర్మాణం చేపట్టి భూగర్భ జలాలను పెంచడానికి అవి ఎలా దోహదపడతాయో అవగాహన కల్పించడానికే గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్మాణం చేపించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు , తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చిట్టెం అభిషేక్ రెడ్డి జన్మదినం






నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 6 ( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా ప్రాంగణంలోని అనాధాశ్రమంలో ఆర్టీవో బోర్డ్ సభ్యులు పోషల్ రాజేష్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు చిట్టెం అభిజయ్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అనాధ ఆశ్రమంలోచిన్నారుల కు నోట్ పుస్తకాలు పండ్లు పంపిణి చేశారు అదేవిదంగా వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సలీం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు మాజీ కౌన్స్ లర్ ఆలనూరు వినోద్ పేరపళ్ళ శంకర్ అన్వార్ సునీల్ జనార్ధన్ సుతారి సత్తిరెడ్డి బుర్ర బసప్ప యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అడవుల్లో న్యాయవాదుల విహారం !




జన్నారం, జూన్ 6 , (నిజం చెపుతాం న్యూస్): ఉమ్మడి జిల్లాలోని కవ్వాల పులుల అభయారణ్యంలో రాష్ట్ర కోర్టు ప్రభుత్వ ప్లీడర్లు వివరించి వన్యప్రాణులను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా హైకోర్టు ప్రభుత్వ ప్లీడరు మహేష్ రాజుతో పాటు 12 ప్లీడర్ల బృందం మంచిర్యాల జిల్లా జన్నారం అటవీ డివిజనల్ పరిధిలోని గొందుగూడ, బైసన్ కుంట, నీల్గాయికుంట, సోలార్ బోర్వెల్స్, మల్యాల వాచ్ టవర్ అటవీ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 7గంటలకు సఫారీ వాహనాల్లో గేట్ నెంబరు 1 ద్వారా వెళ్ళి ఆయా ప్రాంతాల్లో పర్యటించారు.మల్యాల అడవుల్లోని వాచ్ టవర్ ఎక్కి అటవీ అందాలను ఆ ప్రభుత్వ ప్లీడర్లు తిలకించి పరవశించిపోయారు. ఈ సందర్భంగా అడవుల్లో జింకలను, పలు రకాల పక్షులను, అటవీ అందాలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ౌ% తాళ్లపేట రేంజ్ ఆఫీసర్, జన్నారం ఇంచార్జి సుష్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మమత, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లాల్బాయ్, తిరుమలేష్ పనితీరు బేష్ అని కితాబిచ్చారు. వారి వెంట లక్షెట్టిపేట సీఐ డి.రమణమూర్తి, స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష, తదితరులున్నారు. ఆ బృందానికి అటవీ అధికారులతో పాటు, పోలీసులు, స్థానిక హరిత రిసార్ట్ మేనేజర్ వీరేందర్ పుష్పగుచ్ఛం అందజేశారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విలువలతో కూడిన విద్య





### - గ్రామ సభలో ఆర్డిఓ రాంచందర్ నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 6( నిజం చెపుతాం) అన్నీ వసతులతో నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందంతో ప్రభుత్వ బదుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాలైనటువంటి వసతులు ఉంటాయని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రామచంద్రనాయక్ అన్నారు జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జాజాపూర్ గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. మరియు గ్రామ సభలో బడిబాట కార్యక్రమానికి సంబంధించినటువంటి బడిబాట ప్రతిజ్ఞను విద్యార్థి తల్లిదండ్రులు చే చదివించడం జరిగింది మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చేర్పించాలని గ్రామ సభలో తెలియజేశారు బడిబాట కార్యక్రమం భాగంగా ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయ బృందము సింగారం గ్రామాన్ని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ భాను ప్రకాష్ లక్ష్మణ మంగళ మధుసూదన్ రావు ప్రతాప్ శశిరేఖ శిరీష శ్రీదేవి నరసింహ రఘురాం రెడ్డి మరియు మాణికప్ప బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామసభలో కార్యక్రమంలో మండల తహసిల్దార్ అమరేందర్ కృష్ణ, గ్రామ నాయకులుజగన్ మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుమలత, మాజీ ఎంపీటీసీ శేఖర్.

## జన్నారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా భూక్య జాన్సన్ నాయక్ పుట్టినరోజు వేడుకలు

జన్నారం , జూన్ 06 , (నిజం చెపుతాం న్యూస్): బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలను నేడు జన్నారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి గుర్రం రాజారామ్ రెడ్డి , సులవ జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ తాజా మాజీ ప్రతినిధులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.అధ్యక్షులు గుర్రం రాజారామ్ రెడ్డి మాట్లాడుతూ గెలిచినా , ఓడిన ప్రజలవెంటే ఉంటూ నిత్యం ప్రజల మధ్య తిరుగుతూ ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ నేనున్నాననే ధైర్యాన్ని నింపుతున్న నిజమైన ప్రజా సేవకుడు భూక్య జాన్సన్ నాయక్ అని అన్నారు. ప్రజా సేవకు నిర్వచనం, నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు రూపం,ప్రజల నాయకులు జాన్సన్ నాయక్ అని తెలిపారు. వారు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యలతో సుఖ సంతోషాలతో



బాగుండాలని ప్రజా సేవలో మరింత ముందు ఉండి ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో తాజా మాజీ ప్రతినిధులు , నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యకు మారుపేరు ప్రభుత్వ పాఠశాలలు

జన్నారం , జూన్ 06 , (నిజం చెపుతాం న్యూస్): ఉత్తమ విద్యకు మారు పేరు ప్రభుత్వ పాఠశాలలని జన్నారం మండల ఎంఈఓ విజయ్ కుమార్ అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జన్నారంలోని జడ్పి బాలుర పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన సౌకర్యాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల హెచ్ఎం లు , ఉపాద్యాయులు , విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## చర్లపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,..





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 6 ( నిజం చెపుతాం ) శుక్రవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. టెర్మినల్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన రోడ్లు, పార్కింగ్ ,వ్యాపార సముదాయాలు వంటి అంశాలపై మాట్లాడారు.స్టేషన్ లో సరైన వసతులు లేక చాలా ఇబ్బంది అవుతుంది అని , విద్యుత్ దీపాలు లేక అలాగే చుట్టూ పక్కల వారికి ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన చర్లపల్లి రైల్వే స్టేషన్ మరమ్మతులు త్వరగా చేయాలని అలాగే గాలివానకు దెబ్బతిన్న చర్లపల్లి రైల్వే స్టేషన్ కి జరుగుతున్న మరమ్మతు పనులను వేగవంతం చేయాలనీ ఆయన అన్నారుఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోతే చర్యలు తప్పవు

జన్నారం , జూన్ 06 , (నిజం చెపుతాం న్యూస్): వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పకుండా ఉండాలని జన్నారం పోలీసులు సూచించారు. జన్నారం మండల నూతన ఎస్సై గొల్లపెల్లి అనూష ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం పొనకల్ పట్టణంలోని ధర్మారం చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ వాహనదారుడు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ , ఆర్సీ , ఇన్సూరెన్స్ కాగితాలను వెంట ఉంచుకోవాలని , రోడ్డు నియమాలను తప్పకుండా పాటించాలని , సీటు బెల్ట్ తప్పకుండా ధరించాలని అలాగే మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనాలు సీజ్ చేయబడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు శ్రీనివాస్ , వెంకటేష్ లు పాల్గొన్నారు.



## జోనల్ కమిషనర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 6 ( నిజం చెపుతాం )ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ (ఐఏఎస్) ను మర్యాద పూర్వకంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి చర్లపల్లి డివిజన్ కి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. అలాగే వర్షాకాలాన్నీ దృష్టిలో ఉంచుకొని వివిధ కాలనీ లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జెడ్ సి త్వరలోనే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్ పాల్గొన్నారు.



## బడి బాట కార్యక్రమంను విజయవంతం చెయ్యాలి




తలమడుగు జూన్ 06( నిజం చెపుతాం ప్రతినిధి) : తలమడుగు మండల కేంద్రం లో నీ రైతు వేదిక లో బడి బాట కార్యక్రమం ను ఎంపీడీఓ శేఖర్ గారి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ మన ప్రభుత్వ బడిలో చేర్పించాలని మన పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాల తో పాటు నిష్ణాతులు అయిన ఉపాధ్యాయులు ఉన్నారని ప్రయోగశాల కంప్యూటర్ ల్యాబ్ ఉందని పుస్తకాలు నోట్ బుక్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది అని అలాగే ఉచితంగా మధ్యాహ్న భోజనం ఉదయం రాగి జావా అందించడం జరుగుతుంది అని అన్నారు పేద వారు అనవసరంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు కట్టి నష్టపోవద్దని ఒకసారి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడి సరియైన నిర్ణయం తీసుకోవాలని అలాగే అందరూకలసి బడి బాట కార్యక్రమన్ని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి వెంకట్ రావ్ తెలిపారు.అలాగే ఏపీఎం శేఖర్ పాఠశాల ప్రారంభం అయ్యేలోగా యూనిఫాం కుట్టడం పూర్తి అవుతుందని తెలిపారు పదవ తరగతి లో మంచి ఫలితాలు రావడం పట్ల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ సునంద పంచాయతీ కార్యదర్శి గజానాన్ స్వయం సహాయక సంఘం సభ్యులు గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి...



లోకేశ్వరం జూన్ 6 ( నిజం చెపుతాం ) ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన లోకేశ్వరంమండలంలోని పిప్రి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రైతు పాడిద పెద్ద భోజన్నకు చెందిన గేదె మేత మేస్తూ తాట్ల నాగేష్ వ్యవసాయ భూమిలో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు ప్రమాదవశాత్తు తగలటంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. గేదె విలువ రూ. 75000 వేలకు పైగా ఉంటుందని రైతు వాపోయాడు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు భోజన్న కోరాడు.

## వర్షాకాలంలో వరదల నియంత్రణకు సమర్ధ చర్యలు తీసుకోవాలి

**- వర్షాకాలంలో వరదల నియంత్రణకునిర్మల్ జిల్లా ఫ్లడ్ మ్యానువల్%-%2025 పుస్తకావిష్కరణలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 06 (నిజం చెవుతాం)వర్షాకాలంలో సంభవించే వరదల్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన చాంబరులో నిర్మల్ జిల్లా ఫ్లడ్ మ్యానువల్%-%2025 పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుత, గత సంవత్సరంలో జిల్లాలో నమోదైన వరదల వివరాలు, వాటి తీవ్రత, వాటివల్ల జరిగిన ఆస్తి, పంట నష్టం తదితర సమాచారాన్ని ఈ పుస్తకంలో సమగ్రంగా పొందుపరిచినట్టు తెలిపారు. నివాస గృహాలు, రహదారులు, వంతెనలు, వ్యవసాయ పంటలకు జరిగిన నష్టం అంచనాలు, విలువలు వివరంగా పొందుపరచినట్లు చెప్పారు. ప్రస్తుత వర్షాకాలంలో తక్షణం తీసుకోవలసిన చర్యలు, సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లు వంటి అంశాలు ఈ మ్యానువల్లో పొందుపరిచినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంలో జాప్యం జరగకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ కుమార్, ముఖ్య ప్రణాళికాధికారి జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు.సమర్ధ చర్యలు తీసుకోవాలి

## విద్యుత్ ఘాతంతో గేదె మృతి



జన్నారం , జూన్ 06 , ( నిజం చెపుతాం న్యూస్ ):ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన జన్నారంమండలంలోని కొత్తపేట్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రైతు జక్కుల లక్ష్మీ కి చెందిన గేదె మేత మేస్తూ కొత్తపేట్ శివారులో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు ప్రమాదవశాత్తు తగలటంతో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. గేదె విలువ సుమారు 80,000 వేలకు పైగా ఉంటుందని రైతు చెప్పడం జరిగింది. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతు జక్కుల లక్ష్మి కోరింది.

## మాడ్గులలో సీనియర్ కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు



మాడ్గుల జూన్ 06( నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదిని కొండల్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును కొండల్ రెడ్డి తో కలిసి ఆయన అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కేక్ కట్ చేసి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ అన్నేపాక (మిద్దె) రాములు,నాయకులు మసన విష్ణు,కాంగ్రెస్ నాయకులు,కొండల్ రెడ్డి అభిమానులు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆసుపత్రుల్లో అధిక చార్జీలు వద్దు...

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 06 నిజం చెపుతాం)జిల్లాలోని ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ - 2010 నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిందేనని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం %-% 2010, మహిళ శిశు రక్షణ చట్టాల అమలు, పర్యవేక్షణ అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మహిళా శిశు రక్షణ చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ఆసుపత్రులు రోగుల నుండి అధిక చార్జీలు వసూలు చేయకూడదని,ప్రతి ఆసుపత్రిలో రేటు చార్ట్ను రిసెప్షన్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రోగులతో మర్యాదగా మాట్లాడే తీరు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఆసుపత్రిలో కనీస ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, బయో మెడికల్ వేస్ట్ను సక్రమంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ వైద్య సంస్థలు, స్కానింగ్ సెంటర్లు, డయాగ్నొస్టిక్






ల్యాబ్లు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం కింద నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధంగా పనిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిసి అండ్ పి ఎన్ డి టి చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, లింగ నిర్ధారణకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని సూచించారు. సంబంధిత చర్యలకు పాల్పడే వారిపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 7337448722 ను సంప్రదించాలని సూచించారు. ఆన్లైన్ మానిటరింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, తగిన ఫీల్డ్ తనిఖీలను నిర్వహించాల్సిందిగా వైద్యాధికారులకు సూచించారు. మానవతా విలువలు మరవకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. రోగులకు సంబంధించిన అన్ని వివరాలను ఆన్లైన్లో సమయానికి అప్డేట్ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం పిసి %ు% పిఎన్ డిటి చట్టం, అమ్మ రక్ష పోస్టర్లను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.రాజేందర్, వైద్యులు గోపాల్ సింగ్, సురేష్, సరోజ, సునీల్, ప్రైవేట్ వైద్య సంస్థల ప్రతినిధులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు, ల్యాబ్ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భైంసాలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

**- డాక్టర్లకు అభినందనలు, కానీ వీడియో వైరల్పై చట్టపరమైన చర్చలు**

**- వైద్యుడు రక్షకుడు,కానీ చట్టం అందరికీ ఒకటే. సేవలతో పాటు బాధ్యతనూ గుర్తుంచుకోవాల్సిన సమయం ఇది.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 06 (నిజం చెప్పుతాం)నిర్మల్ జిల్లా భైంసా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల ఒక అరుదైన ఆపరేషన్ విజయవంతమైంది. ముధోల్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన చిన్నమ్మ (60 సంవత్సరాలు) అనే మహిళ తీవ్ర కడుపు నొప్పితో ఆసుపత్రిలో చేరగా, వైద్యులు డాక్టర్ అపూర్వ మరియు డాక్టర్ రజనీకాంత్ గారు ఆమెను శస్త్రచికిత్స ద్వారా చికిత్స చేశారు.ఆపరేషన్ సమయంలో ఆమె అండాశయంలో ఉన్న 6 కిలోల కంతిని సఫలంగా తొలగించి, రోగిణికి కొత్త జీవం ప్రసాదించారు. ప్రస్తుతం చిన్నమ్మ ఆరోగ్యం నిలకడగా ఉండటంతో, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు డాక్టర్ల సేవను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.

**డాక్టర్ల సేవలకు హ్యాట్సాఫ్...**

ఈ ఆపరేషన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, పలువురు "డాక్టర్లు దేవతలు", "వైద్యుల శ్రమకు సెల్యూట్" అంటూ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ స్థాయి సేవలు అందించడం అభినందనీయం అని పలువురు నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు.

**కానీ వైరల్ వీడియోపై చట్టపరమైన ప్రశ్నలు...**

ఇదే సమయంలో, ఆపరేషన్ సమయంలో తీసిన వీడియోలు సోషల్ మీడియాలో అనుమతి లేకుండా పంచడం చట్టపరంగా మరియు నైతికంగా తప్పు అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.వైద్య నైతిక ప్రమాణాల ప్రకారం, రోగి లిఖితపూర్వక అనుమతి లేకుండా వీడియో తీసి ప్రచారం చేయడం గోప్యత ల్లంఘనగాపరిగణించబడుతుంది.భారతీయ వైద్య మండలి ( మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) నియమావళి ప్రకారం, వైద్యులు రోగి గోప్యతను పరిరక్షించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు.ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం ( ఐటీ యాక్ట్ 2000), సెక్షన్ 66ఈ ప్రకారం వ్యక్తిగత గోప్యతను ఉల్లంఘించడమంటే %-% అనుమతి లేకుండా వీడియో తీసి షేర్ చేయడాన్ని జైలు శిక్ష లేదా జరిమానాతో శిక్షించవచ్చు. ఐపీసీ 228 ఏ 354%జ% సెక్షన్ల ప్రకారం, మహిళా రోగుల వివరాలను బహిర్గతం చేయడం నేరంగా పరిగణించబడుతుంది.



**ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి...**

వీడియో వైరల్ అయిన అంశంపై కొంతమంది సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై నిర్మల్ జిల్లా డిహెచ్ఎంఒ ( డి ఎం హెచ్ ఓ) వసంత రావు. స్వయంగా విచారణ జరిపి, వీడియో చట్టబద్ధంగా తీసిందా? లేదంటే వైద్య నైతిక ప్రమాణాలు ఉల్లంఘించారా? అనే అంశంపై స్పష్టతనివ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.వైద్యుల సేవను గౌరవించడం అవసరం అయితే, రోగుల గోప్యతను పరిరక్షించడమూ అంతే అవసరమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అవసరమైతే మెడికల్ బోర్డు స్థాయిలో వీడియోను సమీక్షించి, తగిన నివేదిక వెలువరించాలన్నది సమాజవాదుల అభిప్రాయం.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

**- భారంపూర్ బోనాల సందర్భంగా బోనం ఎత్తిన బోథ్ ఎమ్మెల్యే**

**- ఏ టైంలోనైనా స్థానిక సంస్థల ఎన్నికలు కు సిద్ధంగా ఉండాలని పిలుపు**

**- వ్యవసాయ పనులు మొదలైన రైతులకు అందని రైతు బంధు అని విమర్శ**



తలమడుగు జూన్ 06 ( నిజం చెపుతాం ప్రతినిధి ): బరంపూర్ గ్రామంలో ప్రతిఏటా నిర్వహించే మహాలక్ష్మీ అమ్మ వారి బోనాల పండుగకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి బోనం ఎత్తుకున్నరు అనంతరం ఆయన మాట్లాడుతు మహాలక్ష్మి అమ్మ వారి దీవెనలు ప్రజలందరి పై ఉండాలి అని వచ్చే వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలి అని కోరుకున్నారు అనంతరం మండలంలోని కుచ్లాపూర్ గ్రామంలో నిర్వహించిన బారసా పార్టీ కార్యకర్తలల సన్మానసభ కు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు ఈ సందర్బంగా వారు కార్యకర్తలు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఏ పల్లెకు వెళ్లినా ఏ వాడకు వెళ్ళి మళ్ళీ కేసీఆర్ సరే ముఖ్యమంత్రి కావాలి ఇప్పటి కూడా ఇంకా మాకు సమయానికి రైతు బంధు రాలేదని అంటున్నారు అని అన్నారు తెలిపారు అదే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక సంస్థలు కోసం సిద్ధం కావాలి స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా రావచ్చు అని అబద్ధపు హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్తారు అని అన్నారు వర్షాకాలం మొదలైన కూడా ఇంకా రబీ



పంట రైతు బందు కూడా వేయలేదు కనీసం 30 % మంది రైతులకు కూడా రుణమాపి చేయలేదు అన్నారు అదేవిధంగా కుచ్లపూర్ గ్రామంలో తోరలోనే అభివృద్ధి పనులు మొదలుపెడతాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో బారసా పార్టీ మండల కన్వీనర్ తోట వెంకటేష్ యువ నాయకులు పిడుగు అభిరాం రెడ్డి కేదారిశ్వర్ రెడ్డి కిరణ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి జనార్దన్ వామన్ శ్రీనివాస్ కూచులపూర్ మాజీ సర్పంచ్ దేవురావ్ మేకల రవికాంత్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భూభారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 06 (నిజం చెప్పుతాం)శుక్రవారం సారంగాపూర్ మండలంలోని యాకర్పల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల భూ సమస్యలను అధికారులే ప్రత్యక్షంగా గ్రామాలకు వచ్చి స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిన తరువాత భూ రికార్డుల పరంగా ఎన్నో సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెండు దశల్లో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తులను సదస్సుల సందర్భంగా సమర్పించాలని, వాటిని అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారని కలెక్టర్ వివరించారు. దరఖాస్తులన్నింటినీ రిజిస్టర్లలో నమోదు చేసి, అభ్యర్థులకు రసీదులు అందించాలని అధికారులకు సూచించారు. సదస్సులకు హాజరయ్యే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.అనంతరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన కలెక్టర్... ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో



భాగంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఆ తరువాత బడిబాట కార్యక్రమం, పాఠశాల విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలపై మండల విద్యాశాఖ అధికారులను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్ శ్రీదేవి, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకుడు బొక్క రాఘవేందర్ నీ పరామర్శించిన ఎమ్మెల్యే..



జడ్చర్ల మే 6, (నిజం చెవుతాం)జడ్చర్ల మున్సిపాలిటీలోని 3వార్డు కాంగ్రెస్ నాయకుడు బొక్క రాఘవేందర్ కుమారుడు రెండు రోజుల క్రితం విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జడ్చర్ల శాసనసభ్యులు లిజనంపల్లి అనిరుధ్ రెడ్డి నేడు ఆయనను పరామర్శించి కుమారుడి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



జడ్చర్ల మే 6, (నిజం చెపుతాం)ఈ రోజు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం 3వ వార్డ్ లో ముగ్గు వేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అమ్మగారు అయిన శశికళ రెడ్డి చేతుల మీదుగా ప్రార%శీ%బించడం జరిగింది ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ పేదల ఇళ్ల కోసం ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో ఏ ఇ ఖాజా మైనోదీన్, వార్డ్ ఆఫీసర్ కృష్ణయ్య, ఆంజనేయులుఇందిరమ్మ కమిటీ సభ్యులు . అనంత కిషన్ మణెమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి,తయూబ్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు

# ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్



జడ్చర్ల మే 6 (నిజం చెపుతాం)గత మూడు రోజుల కింద విద్యుత్ షాక్ తో ఒక బాలుడు మరణించిన సంగతి విధితమే అలాగే ఎటువంటి రక్షణ లేకుండా ట్రాన్స్ఫార్మర్ సాయి నగర్ ఫేస్ 1 లో ఉంది.ఇది కూడ చాలా ప్రమాదకరంగా ఉంది. ఇదే కాలనీలో స్కూలు కూడ ఉంది ఇప్పుడు వేసవి సెలవులు ఉన్నాయి కనుక పిల్లలు ఎవరు స్కూల్ కి వెళ్లట్లేదు ఇంకా రెండు వారాలు వ్యవధిలో స్కూల్ ప్రారంభం కాబోతోంది దయచేసి మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్ లేదా కరెంటు అధికారులు కలిసి దీని చుట్టూ ప్రహరీ గోడ కట్టించాలని మనవి. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే బదులు ముందే జాగ్రత్త పడితే బాగుంటుందనీ కాలనీ వాసులు చెప్తున్నారు

# గోమాతే మన సంస్కృతి ప్రతీక: గోనయో ఫౌండేషన్

.



రాజాపూర్ మే 6, (నిజం చెపుతాం)గోమాత రక్షణ పరంగా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గోనయో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది, అలాగే బక్రీద్ పండుగ సందర్భంగా గోమాతలపై జరుగుతున్న అక్రమ రవాణా నివారించేందుకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాం.ఈ సందర్భంగా గోమాతను కాపాడటం మన హిందూ ధర్మంలో ఓ పవిత్రమైన బాధ్యత అని, ప్రతి ఒక్కరూ దీని పట్ల చైతన్యంతో ఉండాలని పిలుపునిచ్చాము. శాంతియుతంగా ప్రతి పండుగ జరుపుకోవాలన్నది మా యొక్క ఉద్దేశ్యం.ఈ కార్యక్రమంలో గోనయో సభ్యులతో పాటు జడ్చర్ల %జ×ం% నాగార్జునగౌడ్ , కరుణాకర్ పాల్గొన్నారు.

# మృతురాలకు నివాళులర్పించిన మాజీ ఏఎంసీ చైర్మన్



**- బట్టు కిషన్ రెడ్డి..**

మాడ్గుల జూన్ 06 (నిజం చెవుతాం):మాడ్గుల మండలంలోని కోలుకులపల్లి గ్రామానికి చెందిన నర్సమ్మ మృతి చెందినాది.విషయం తెలుసుకున్న ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మృతురాలు కుటుంబానికి వ్యక్తిగతంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్





షాద్ నగర్ జూన్ 6( నిజం చెపుతాం)బీనందిగామ మండలం శ్రీనివాసులగూడ లో గ్రామంలో శ్రీ వీరాంజనేయ దేవాలయంలో విగ్రహా ప్రతిష్ట ,ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు...స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆ స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు..అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను ఘనంగా సత్కరించారు... ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చంద్రారెడ్డి నవీన్ శేఖర్ రెడ్డి,జంగ నర్సింహులు,,అగ్గనూర్ బస్వ%శీ%, శ్రీకాంత్ రెడ్డి,ముబారక్ అలీ ఖాన్,బచ్చలి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# గిరికొత్తపల్లిలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలకు గుర్తింపు ఏది

**- సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోరటి కృష్ణయ్య...**



మాడ్గుల జూన్ 06 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని గిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోరటి కృష్ణయ్య తమకు పార్టీలో ప్రాధాన్యత లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం నిజం న్యూస్ తో మాట్లాడుతూ తమ కుటుంబం మా తాత ముత్తాతలనుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ అధికారంలో ఉన్న,లేకున్నా పార్టీ మారకుండా పార్టీని నమ్ముకుని సహచర కార్యకర్తలతో కలిసి ముందుండి నడిపించిన తమకు అవమానం జరగడం అన్యాయం అని ఆయన అన్నారు.మా తండ్రి రెండు పర్యాయాలుగా గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలకు సేవలు అందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎమ్మెల్యే ఎలక్షన్ల ముందు సీనియర్ కాంగ్రెస్ నాయకులను మాయమాటలతో మోసపుచ్చి ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత మాపై వివేక్షత చూపడం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి తగదని ఆయన అన్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే మమ్ములను గుర్తించి పార్టీ కార్యక్రమాలలో గాని,అభివృద్ధి పనులలో గాని తమకు తగిన స్థానం కల్పించాలని గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోరటి కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

# లబ్ధిదారుల కండ్లలో నూతన ఉత్తేజం ఎమ్మెల్యే డా మురళీ నాయక్

**- ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్**








గూడూరు ప్రతినిధి జూన్ 06 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలోని గుండెంగా గ్రామనీకి చెందిన నీరు పెదలైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ మరియు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు పట్టాలు అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ.. ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబానికి ఒక ఆశ్రయం. తలదాచుకునే చోటు కలగడం ద్వారా. వారి జీవితం లో స్థిరత్వం కలుగుతుంది. ఇందిరమ్మ పథకం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ఇండ్ల స్థలాల పట్టాలు ఎంతో మంది పేదలకు భవిష్యత్తులో ఆర్థిక భద్రత కలిగించనున్నాయి అని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అవసరమైన వారందరికీ ఈ పథక ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారుపట్టాలు అందుకున్న లబ్దిదారులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. స్వంత ఇల్లు కలగాలని ఎదురుచూస్తున్న తమ కలను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే డా మురళీ నాయక్ కీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ నాయకులు,రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, గ్రామస్థాయి నేతలు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మారు పేర్లు సవరించి,విజిలెన్స్ కేసులను పరిష్కరించాలి!..




రామగుండం జూన్ 6, (నిజం న్యూస్)జి ఎల్ బి కే ఎస్- ఐఎఫ్ టియు వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ!.సింగరేణిలో.. సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న మారుపేరు కార్మికుల సమస్య,ఇటీవల తీసుకొచ్చిన సర్క్యులర్ (టెన్త్ బిలో) దీని ప్రకారంగా ఇంటర్వ్యూలైన కార్మికులకు మెడికల్ పంపకుండా ఈ.. సర్క్యులర్ ను అమలు చేస్తూ,విజిలెన్స్ కు రాశారు.దాదాపు 5 నెలలు గడుస్తున్న వారికి ఇప్పటివరకు ఉద్యోగం అవకాశం ఇవ్వలేదు.ఈ రెండు సమస్యలపై డైరెక్టర్ పర్సనల్,జనరల్ మేనేజర్ పర్సనల్ ను,తేదీ:5 జూన్ 25 న, కొత్తగూడెంలో..కలిసి సమస్య తీవ్రతను వివరించడం జరిగింది. దీనికి సానుకూలంగా సింగరేణి యాజమాన్యం స్పందించింది.బిలో టెన్త్ వారసులకు విజిలెన్స్ వద్ద ఉన్న కేసులను పరిశీలించి సరి చేస్తామని చెప్పారు.మారుపేర్ల సమస్య టెన్త్ బిలో సర్కులర్ పెండింగ్లో ఉన్న అట్టి వారసుల ఫైల్స్ అన్ని క్లియర్ చేయకపోయినట్టయితే..ఆందోళన చేపట్టగా, తప్పదని యజమాన్యానికి స్పష్టం చేస్తున్నా0? విజిలెన్స్ కేసుల వారసులు కూడా ఉద్యమం తప్ప మరో మార్గం లేదని,గుర్తు చేస్తున్నాము.

# అర్ధరాత్రి వేళ గోదావరిఖని, రామగుండం రైల్వే స్టేషన్ పరిసరాల్లో సిపి ఆకస్మిక తనిఖీ





రామగుండం ఆర్ సి జూన్ 6 , ( ని జ ం న్యూస్)రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐ.పీ.ఎస్ గురువారం అర్ధరాత్రి గోదావరిఖని పట్టణంలో,రామగుండం రైల్వే స్టేషన్ ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించి, రైల్వే సిబ్బంది మరియు షాప్ ల యాజమాన్యం, ప్రయాణికులతో మాట్లాడారు.ప్రధానంగా శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా..తీసుకుంటున్న ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులు చేపడుతున్న పోలీస్ పెట్రోలింగ్ తీరుతేన్నులతో పాటు,ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మద్యం షాపులు,ఇతర వ్యాపార సంస్థలు పాటిస్తున్న సమయపాలనపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.గోదావరిఖని ఏసీపీ రమేష్,గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి,రవీందర్,రామగుండం ఎస్.ఐ సంధ్య రాణి ఉన్నారు.

# వీరపల్లి గ్రామంలో సింగరేణి కంపనీ ఆధ్వర్యంలో..కమ్యూటీ హాల్ భూమి పూజ



రామగుండం జూన్ 6, (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గం 14వ డివిజన్ వీర్లపల్లి గ్రామంలో..రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు,శుక్రవారం రోజున,వీర్లపల్లి గ్రామంలో సింగరేణి కంపనీ ఆధ్వర్యంలో..వీర్లపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాలు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో..సింగరేణి ఆర్ జి2 ఎస్ ఓటు జి.ఎం మాలోతు రాముడు,డి.జి.ఎం సివిల్ 7 ఎల్ ఈ పి మైన్ అండ్ వకీల్ పల్లి ఏజెంట్ నెహ్రూ ఎన్విరాన్మెంట్ అధికారి సురేష్,ఆయనతో పాటు,సింగరేణి అధికారులు,ఈ కార్యక్రమంలో..14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొక్కిరాల శ్రీనివాస్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాయమల్లు గౌడ్, పెనుగొండ వెంకటయ్య,(ఈ కమ్యూనిటీ హాల్ భూమి దాత)మాజీ కార్పొరేటర్ కందుల సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్జున్ రావు,జంగ సంపత్ యాదవ్,కొత్తపల్లి రాజు,సొల్లు కుమార్ గౌస్,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో..పాల్గొనడం జరిగింది.

# కారల్ మార్క్స్ కాలనీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- ఎమ్మెల్యేకు ఎం సి పి ఐ ( యు ) నేతల వినతి**



నర్సంపేటనియోజక వర్గ ఇంచార్జ్ జూన్ 6(నిజం న్యాన్ )నర్సంపేట పట్టణంలోని కారల్మార్క్స్ కాలనీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవ రెడ్డి గారికి ఎం సిపిఐ యు నేతలు వినతిపత్రం అందజేశారు . శుక్రవారం రోజున కారల్ మార్క్స్ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ యు రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న , వంగల రాగసుధ మాట్లాడుతూ కాలనీలో ముఖ్యంగా అంతర్గత రోడ్లు , డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందన్నారు . వర్షాకాలం ప్రారంభమైతే వరద నీరు అంతా కూడా కాలనీలోకి చేరి ఇండ్లు బురద మయంగా మారుతున్నాయని ,దీంతో విష సర్పాలు ఇళ్లలోకి చేరి కాలనీ వాసుల ప్రాణాలకు ప్రమాదం వాటిలో అవకాశం ఉందన్నారు .అంతేకాకుండా ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు కాలనీవాసులు అందరు కూడా అర్హులేనని , వారందరికీ వెంటనే ఇల్లు మంజూరు చేయాలన్నారు . అదేవిధంగా రాజీవ్ యువ వికాస పథకాన్ని అనర్హులకు కాకుండా అర్హులకు వర్తించేలా చూడాలన్నారు. ఈ సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ యు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి , స్థానిక నాయకులు గజవెల్లి జగపతి , గణిపాక బిందు ఎండి ఆరిఫ్ , జను జమున , చొప్పరి పద్మ గుజ్జుల శివ , క్రొర మాలమ్మ బైరవైన నరసయ్య ,ఎస్.కె సద్దాం తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వేలేరు జూన్ 6(నిజం న్యూస్ ) హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి సంపత్ ఆధ్వర్యంలో మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిరుపేద అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతులు మీదుగా అందించారు. మొత్తం వేలేరు మండలంలోని శాలపల్లె గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద 79 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా,మిగతా అన్ని గ్రామాలలో మొత్తం 196 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనాయి. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు త్వరగతిన ముగ్గు పోసుకొని ఇండ్ల పనులు నిర్మించుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేలేరు మండలం ఎంపీడీవో లక్ష్మిప్రసన్న , వేలేరు మండలం తహసిల్దార్ హెచ్ .కోమి, ఆర్ఐ సురేందర్, మాజీ సర్పంచ్ మల్లికార్జున్, మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, మాజీ కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి, ఏనమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ రామ్ గోపాల్ రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు జోడమంతల సంపత్, జల్తార్ సంపత్, లక్ష్మీ నాయక్, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు,గ్రామశాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు ముఖ్య కార్యకర్త తదితరులు పెద్ద పాల్గొన్నారు.

# భూభారతి కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రామగుండం జూన్ 6, (నిజం న్యూస్) రామగుండం కార్పొరేషన్ పరిధిలోని,మూడోవ డివిజన్ పరిధిలోని మేడిపల్లి రైతు వేదిక భవన్ లో శుక్రవారం రోజున, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన భూభారతి చట్టం అందుబాటులో తెచ్చిన కార్యక్రమానికి, రామగుండం తాసిల్దార్ దత్తు ప్రసాదరావు నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో..రైతుల యొక్క భూ సమస్యలు పరిష్కరించుకునేలా,అన్ని ఏర్పాట్లు చేసినట్లు రామగుండం తాసిల్దార్ ప్రసాదరావు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా పాల్గొని ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వం ధరణి పేరుతో అనేక అక్రమాలకు అడ్డగా చేసుకొని ఎంతోమంది రైతులను మోసం చేసి రైతుల కన్నీటికి కారణమై కెసిఆర్ ఫామ్ హౌస్ కు పరిమిత మైనారని,ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క ఆలోచనతో.. భూభారతి చట్టం రూపకల్పన చేసి, రాష్ట్రంలోఈ భూభారతి చట్టం ద్వారా,అనేక మంది రైతుల మేలు జరిగేలా ఈ భూభారతి చట్టం ఆవిష్కరణ చేశారని, ఈ చట్టం ద్వారా,అనేక మంది రైతులకు న్యాయం జరుగుతుందని,భూభారతి ని తీసుకొచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి,జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకి,అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ కి, రామగుండం నియోజకవర్గ ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని,ఎన్ టి పి సి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా అన్నారు.ఈ కార్యక్రమంలో..రెండవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్, నాలుగోవ డివిజన్ అధ్యక్షులు బొడిగే భరత్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చుకుర్తి రమేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఇందారపు సాయికుమార్,త

# ఘనంగా ఎంపీ బలరాం నాయక్ జన్మదిన వేడుకలు.



గార్ల, మే 7, నిజం న్యూస్: - గార్ల మండల కేంద్రంలో స్థానిక జెండా బజార్ లో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగినది.తొలుత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు, గుగులోత్ శ్రీనివాస్ నాయక్, కేక్ కట్ చేసి ఎంపీకి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ బలరాం నాయక్ సుఖ సంతోషాలతో ఉ ంటూ ప్రజలకు ఎంతో సేవలు అందించాలని, అందిస్తారని, జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇంకా కార్యక్రమంలో గోస్ నగేష్ ఉష, వస్యా, రామకృష్ణ, ఫూల్ సింగ్, ప్రసాద్,స్వామి, శంకర్, వెంకన్న, గురు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొ ని పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కరెంట్ శ్రీను నాయక్ తెలిపారు.

# ఆర్థిక సాయం అందజేసిన మాజీ సర్పంచ్ నునవత్ రమేష్ నాయక్



గూడూరు ప్రతినిధి జూన్ 06 నిజం చెబుతాం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీకాలనీ కు చెందిన హెచ్చు.కృష్ణ ఇటీవల మరణించగా అక్కడికి వెళ్ళి చిత్ర పటానికి పూలతో నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసి సహాయంగా 50 కేజీల బియ్యం అందజేసిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ వారితోపాటు మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ హెచ్ సునీల్ నమిలి రమేష్ తూళ్ళ లక్ష్మణ్ ముక్తేశ్వర్ ప్రశాంత్ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# మండల పరిషత్ ప్రాథమికోనత పాఠశాల- రోహీర్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం



ఏటూరు నాగారం జూన్ 6:(నిజం చెపుతాం)మన ఊరు-మన బడి కార్యక్రమం లో భాగంగా ప్రాధమికొనత పాఠశాల -రోహీర్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో ప్రధానోపాధ్యాయులు హాట్కా స్వామి మాట్లాడుతు (o5-14 %ఘ్రవ% )బడి ఈడు పిల్లాలిని మా బడిలో 1వ -7వ తరగతులో చేరిపించాలని ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, యూనిఫామ్స్, మధ్యాహ్నం భోజనం, నాణ్యమైన విద్యను భోదించే ఉపాధ్యాయులు మా పాఠశాలలో ఉన్నారు అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఉపాధ్యాయులు సత్యం ,కిషన్ , బాలాజీ, జగన్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 24న హైదరాబాద్ లో జరుగు.లిఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



**- వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణు పిలుపు**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ జూన్ 6(నిజం న్యూస్)ఈనెల జూన్ 24 మంగళవారం రోజున హైదరాబాద్ లో జరుగు ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 8వ, రాష్ట్ర మహాసభను విజయవంతం చేయవలసిందిగా ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గొలనకొండ వేణు బీసీ ఉద్యోగులకు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోనున్న అధిక సంఖ్యలో ఉన్న ఆర్టీసీ బీసీ ఉద్యోగులు దైనందిక ఉద్యోగ జీవితంలో, విధి నిర్వహణలో నిరంతరం ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. 78 ఏళ్ళ స్వాతంత్ర భారతదేశంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల స్థానం రోజు రోజుకు బలోపేతం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన ఎజెండగా ముందుకు సాగాలన్నారు. మహిళా, పురుష ఉద్యోగుల ప్రమోషన్ విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించి దారి చూపాలన్నారు. ప్రతి నెల న్యాయబద్ధంగా ఆర్ఎం స్థాయి అధికారితో జరుగవలసిన జాయింట్ మీటింగ్ లో బీసీ ఉద్యోగుల వ్యక్తిగత, తదితర సమస్యలను పరిష్కరించవలసిందిగా ఆయన కోరారు. ప్రతి రెండు సంవత్సరాలకొక సారి జరిగే ఈ రాష్ట్ర స్థాయి మహాసభను ఈనెల జూన్ 24న, బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర అధ్యక్షులు తిరుపతయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరంజన్ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమశాఖ మాత్యులు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించెదరు. ఆయనతో పాటు ప్రభుత్వ విప్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఇలాయ్యా, ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొంటారని ఆయన వివరించారు. ఆర్టీసీ బీసీ ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం, భవిష్యత్తు కార్యచరణ కొరకై వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 9 డిపోలు వరంగల్ -1, వరంగల్ -2, హనుమకొండ, జనగాం, పరకాల, భూపాలపల్లి, తొర్రూర్, నర్సంపేట, మహబూబాబాద్ డిపోలకు చెందిన బీసీ ఉద్యోగులు డ్రైవర్లు, కండక్టర్లు, సూపర్వైజర్లు, మెకానిక్ లు, మహిళా ఉద్యోగులు మరియు వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయవలసిందిగా వేణు పిలుపునిచ్చారు.

# ఘనంగా ఎంపీ బలరాం నాయక్ జన్మదిన వేడుకలు



గూడూరు ప్రతినిధి జూన్ 06 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలో ఎంపీ పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుతున్న గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ కష్టాల్లో తోడుగా నిలిచే తత్వం.. ప్రతిఫలం ఆశించని నిస్వార్థగుణం.. మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన మహోన్నత వ్యక్తిత్వం కలిగిన మన నాయకుడు, గిరిజన ముద్దుబిడ్డ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచి నూనావత్ రమేష్ నాయక్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా వారితోపాటు మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ గొపాగని యాదగిరి యువ నాయకులు మూడు మహేష్ దారావతు రమేష్ మంజ బానోతు హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ జూన్ 6(నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ఆదేశాల మేరకు ఈ రోజు నుండి చేపట్టవలసిన " బడి బాట " కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నర్సంపేట ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు 21వ వార్డు నందు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాల చదువు యొక్క అవశ్యకత తెలియజే స్తూ ప్రభుత్వ పాఠశాల లో గల సౌకర్యాల గూర్చి వివరిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నర్సంపేట నందు ప్రవేశాలను తీసుకొని బంగారు భవితకు బాటలు వేయడానికి అవకాశం ఇవ్వగలరని ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ. బి. రాజేష్, ఉపాధ్యాయులు శ్రీ. యన్. రవీందర్ రెడ్డి, శ్రీ. యం. రమేష్. శ్రీ. కె. స్వామి,శ్రీమతి. కె.పద్మ గార్లు పాల్గొన్నారు.

# జిల్లాలో బడిబాట కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది



మహబూబాబాద్ జూన్, 6, టౌన్ రిపోర్టర్ (నిజాం న్యూస్ ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లిమహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్.బి) శ్రీ లెనిన్ వాట్సల్ టొప్పో లివివేకానంద విగ్రహం వద్ద బడిబాట ర్యాలీ జెండా ఊపిలి ప్రారంభించారు బడి బాట ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు. విద్యాశాఖ నిర్వహించిన ఈ ర్యాలీ విద్యాభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రతిబింబించింది.మదర్ థెరిస్సా సెంటర్ వద్ద విద్యార్థులు మరియు అధికారులు కలిసి మానవహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట సంకల్పంతో ప్రతిజ్ఞ చేయించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కు అనే సందేశాన్ని ఈ బడిబాట కార్యక్రమం ఇవ్వాలి"అని తెలిపినారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా విద్యాధికారి డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి, మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను తెలుపుతూ బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని,ప్రభుత్వ బడి అంటే అమ్మ ఒడి అని, ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులు ఒత్తిడి లేకుండా స్వేచ్ఛ వాతావరణం లో విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో ముందు ఉ ంటారని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ పుస్తకాలు, నోట్ బుక్స్ స్కూల్ డ్రెస్ లతో పాటు నాణ్యమైన, గుణాత్మక విద్యాబోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించారు . తెలంగాణ సంస్కృతిక సారధి బృందం సభ్యులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన సౌకర్యాల గురించి వివరంగా పాటల ద్వారా పిల్లలను తల్లిదండ్రులను చైతన్యపరిచారు ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, శ్రీరాములు, మెప్మా బృందం, సర్కిల్ ఇన్స్పెక్టర్, డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ అప్పారావు, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్,ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఇతర అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని బడిబాట ర్యాలీని విజయవంతం చేశారు.



# మరణించిన వారి కుటుంబాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం

**- నేలకొండపల్లి మండలం లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు పది వేలు అందజేత**






పాలేరు, జూన్ 06 (నిజం చెపుతాం న్యూస్) మృతుల కుటుంబాలకు సాయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చిన స్థానిక కాంగ్రెస్ నాయకులునేలకొండపల్లి మండలం లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పది వేల సహాయాన్ని మృతుల కుటుంబాలకు అందజేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, కుక్కల హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. మరణించిన వారి వివరాలుగువ్వలగూడెం మట్టాజాన్సీ, అమరనేని సత్యం, ముజ్జుగూడెం పిల్లుట్ల కొండయ్య, నున్నా వెంకటేశ్వర్లు, అనాసాగరం జోగుపర్తి సుశీలమ్మ, మంగాపురంతండా భూక్యాసైదులు, రాయగూడెం మాతంగి రాదమ్మ, బుద్దారం మేల్లచెర్వు చిన్నకాంతయ్య, చెర్వుమాదారం మర్లపాటి పుల్లయ్య, బైరవునిపల్లి మాతంగి జాన్ పుల్లయ్య, బోదులబండ కట్టెకొల వీరమ్మ, సుర్దేపల్లి తోళ్లసత్యం, రాజేశ్వరపురం జటంగి యలమంచమ్మ, నేలకొండపల్లి ఈగ బాలయ్య,,

# భూభారతి గ్రామసభలలో ఆక్రమణ భూములను పరిశీలించాలి...

**- గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు.. పాయం**



చర్ల జూన్ 6( నిజం చెపుతాం) భూభారతి గ్రామసభల్లో రెవెన్యూ అధికారులు ఆక్రమించిన గిరిజనేతరుల దరఖాస్తులను పరిశీలించాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారుగురువారం కుర్నపల్లి పంచాయతీ ఎర్ర బోర్ లో పాయం సన్యాసి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి గ్రామసభలు జరుగుతున్న సందర్భంగా 5వ షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసి హక్కుల.. పరిరక్షణ చట్టాలను రెవెన్యూ అధికారులు పరిశీలించాలని అలాగే షెడ్యూల్ ఏరియాలలో ప్రభుత్వ భూములు మొత్తం అన్యాక్రాంతం అయ్యాయని అలాంటి భూముల గిరిజ నేతరుల ఆధీనంలో ఉన్న భూముల దరఖాస్తులను అధికారులు పరిశీలించి ఏజెన్సీ చట్టపరిధిలో ముందుకు పోవాలని సూచించారు. గత ప్రభుత్వం టిఆర్ఎస్. షెడ్యూల్ ప్రాంతాలలో సాదాబై నామా పేరుతో పార్లమెంటు చట్టం మరియు 1/70 చట్ట ఉల్లంఘనకు పాల్పడి షెడ్యూల్ ఏరియా లలో 40 సంవత్సరాలుగా గిరిజ నేతరులకు కానీ పట్టాలు ఒక టిఆర్ఎస్ ప్రభుత్వం హయాం లోనే అయ్యాయని. గుర్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో మొత్తం ప్రభుత్వ భూములు. వలస గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నాయని. ఆ భూముల దరఖాస్తులను భూభారతి గ్రామస్తులలో. దరఖాస్తులను రెవిన్యూ అధికారులు చట్ట పరిధిలో పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోడి చలపతి. చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ మడివి ఉంగ సోయం చంద్ర సోడి నాగరాజ్ పాల్గొన్నారు.

# విజవంతంగా ముగిసిన విద్యుత్ వినియోగదారులు సదస్సు





బోనకల్ జూన్ 6, నిజం చెపుతాం: మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించడమైనది, ఈ సదస్సుకు ముఖ్య అతిథిగటిజిఎన్పిడిసిఎల్ చైర్పర్సన్.ఎన్.వి వేణుగోపాల చారి హాజరయ్యారు, ఆయన మాట్లాడుతూ రైతుల యొక్క విద్యుత్ సమస్యల గురించి తెలుసుకొని వారికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని కాలిపోయిన ట్రాన్స్ఫర్లు వెంటనే మార్చాలని విద్యుత్ మీటర్లు ఎటువంటి పొరపాట్లు ఉన్న సరి చేయాలని విద్యుత్ బిల్లులు సరి చేయాలని రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలని వారు తెలియజేశారు. రావినూతల, చొప్పట్లపాలెం గ్రామాల రైతులు తమ పొలాల్లో 11 కె.వి విద్యుత్ లైన్లో సుబాబులు ఉన్నాయని గాలి దుమ్ము వచ్చినప్పుడు విద్యుత్ సరఫరా కి అంతరాయం ఏర్పడుతుందని 11 కెవి లైన్ రోడ్డు పక్కకు మార్చాలని వారు కోరారు దీనిపై స్పందించిన అధికారులు 11 కెవికి ప్రత్యామ్నాయం చేస్తామని వారు తెలియజేశారు. అలానే మండలంలోని అన్ని గ్రామాల సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని వారు తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో టెక్నికల్ మెంబర్ కె.రమేష్, మెంబర్ ఫైనాన్స్ మెంబర్ చరణ్ దాస్,ఇండిపెండెంట్ మెంబర్ ఎం. రామారావు, వైరా డివిజనల్ ఇంజనీర్ బి.శ్రీనివాసరావు,వైరా ఏడిఈ. పి. కిరణ్ కుమార్, వైరా ఏఈ సుందర్ కుమార్,వైరా రూరల్ ఏఈ సాయి కుమార్, బోనకల్ ఏఈ టి.మనోహర్, ఖమ్మం ఎస్ఏఓ శ్రీధర్ కోరారు. ఎస్ఎల్ఐ, ఎల్ఐలు, లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్, అన్ మ్యాన్డ్ లు, ఇఆర్టి గ్రామాల రైతులు పాల్గొన్నారు

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి





**- జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం గ్రామంలోని పిల్లలు అందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తామని, డబ్బు ఖర్చు చేసి విద్యను కొనుక్కోవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరకగూడెంలో జరిగిన బడిబాట కార్యక్రమానికి సంబంధించిన గ్రామ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నో ప్రయాసలకు ఓర్చి ప్రభుత్వ పాఠశాలలను సౌకర్యవంతంగా తీర్చిదిద్ది నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్న సందర్భంలో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వాటిని బలోపేతం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ విద్యా సంవత్సరమే నవోదయ విద్యాలయం ప్రారంభం ఈ విద్యా సంవత్సరం కరకగూడెంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. దీనికి సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని, వేరువేరు ప్రదేశాల నుండి ఈ విద్యాలయంలో విద్యార్థులు ప్రవేశం పొందుతారు కావున వారిని కూడా మన సొంత పిల్లల్లాగానే ఆదరించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని, నవోదయ విద్యాలయం ద్వారా దేశంలోనే అత్యంత నాణ్యమైన విద్యను భద్రాద్రి జిల్లా విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోకి రావడం మన జిల్లా అదృష్టమని అన్నారు. జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుకు జరుగుతున్న వసతులను పరిశీలించి జూన్ 12వ తేదీ కల్లా అన్ని రకాల పనులను పూర్తి చేసి పాఠశాలల సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ.నాగరాజు శేఖర్, కరకగూడెం మండల విద్యాధికారి జి.మంజుల, విద్యాశాఖ ఇంజనీరింగ్ డీఈ, ఏఈ, తాసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, మండల సమాఖ్య సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపిన పలు విషయాలు



పాలేరు, జూన్ 6 ( నిజం చెపుతాం న్యూస్ ) ఉద్యోగులకు రెండు డిఏలు. వెంటనే అమలు చేస్తాం, మరో డీఏ ను 6 నెలల తర్వాత అమలు చేస్తాం. హెల్త్ కార్డులు,ప్రతినెల ఉద్యోగులు 500 చొప్పున జమ చేస్తారు. అంతే మొత్తాన్ని ప్రభుత్వం జమ చేస్తుంది. చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఒక ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం. ట్రస్టులో అధికారులు సభ్యులుగా ఉంటారు. ఉద్యోగుల పెండింగ్ బిల్స్ ప్రతినెల 700 కోట్లకు తగ్గకుండా చెల్లించాలి అని నిర్ణయసెక్రటేరియట్లో 12.5% కోట ఉండాలన్న ఉద్యోగ సంఘాల డిమాండ్ కు ఆమోదం. మెడికల ఇన్ వాలిడేషన్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖం. రిటైర్ అయిన ఉద్యోగుల సేవలు తిరిగి వినియోగించుకోవద్దని నిర్ణయం. గ్రామపంచాయతీలో పనిచేసే ఉద్యోగులకు పంచాయతీని అనుసరించి గ్రేడింగ్. ఉద్యోగుల ప్రమోషన్స్ కు సంబంధించి డీపీసీ ఏర్పాటు ఎన్నికల సమయంలో బదిలీపై వచ్చిన ఉద్యోగులు అధికారులను వెనక్కి పంపాలని నిర్ణయం. నర్సింగ్ డైరెక్టర్ ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకారం. అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలకు పెంపు. అధికారులు వినియోగించే అద్దె వాహనాల పెండింగ్ బిల్లుల క్లియర్ తో పాటు వాహనాల హద్దులు పెంచాలని నిర్ణయం. జీవో 317 ఎగ్జామిన్ చేస్తాం ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీ వేశారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేర్చడంలో ఉద్యోగుల పాత్ర కీలకమైనది. వారి సంక్షేమానికి సంబంధించి ఈరోజు క్యాబినెట్లో లోతుగా చర్చించారు. అధికారులు నివేదించిన అంశాలు, క్యాబినెట్ సబ్ కమిటీ ముందు ఉద్యోగ సంఘాలు పెట్టిన డిమాండ్లను ది. 06-062025న క్యాబినెట్లో సబ్ కమిటీ చైర్మన్గా వివరించారు. ఉద్యోగుల డిమాండ్లను క్యాబినెట్ సహచరులు పెద్ద మనసుతో అర్థం చేసుకొని ఆమోదం తెలిపారు.

# సాధారణ కానుకలు అయ్యేలా... చర్యలు చేపట్టాలి





**- ఐటీడీఏ పీవో.బి.రాహుల్**

చర్ల జూన్ 6 (నిజం చెపుతాం) ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ కానుపులు( డెలివరీ) అయ్యేలా చర్యలు చేపట్టాలని ఐ టి డి ఏ. పి ఓ.బి రాహుల్ వైద్యులకు సూచించారు శుక్రవారం చర్ల (కొయ్యూరు) ఆశ డే నీ పురస్కరించుకొని సందర్శించడం జరిగినది.

ఈ సందర్భం గా ఆశ డే నిర్వహణ గురించి అన్ని వివరాలు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారుముఖ్యం గా గర్భిణీ స్త్రీ ల నమోదు , వారి డెలివరీస్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాధారణ కాన్పులు అలాగే గవర్నమెంట్ హాస్పిటల్ లో డెలివరీస్ అయ్యే విధముగ చర్యలు చేపట్టాలని సూచించారు. యం.సి.హెచ్. సూపర్ వైజర్స్ , ఏఎన్ఎం లు మరియు ఆశలు సమన్వయం తో పనిచేసి సకాలం లో గర్భిణీ స్త్రీ నమోదు అలాగే వారి నీ పర్యవేక్షిస్తూ సకాలం లో నార్మల్ డెలివరీ అయ్యేవిధముగ మరియు ఏదైనా కాంప్లికేషన్స్ వచ్చిన ఎడల ఏరియా హాస్పిటల్ భద్రాచలం రిఫర్ చేసే విధముగా చూసుకోవాలి అని సూచించడం జరిగినది. సీజనల్ వ్యాధుల విషయం లో అప్రమత్తం గా ఉండాలని మరియు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు విస్తృతంగా ప్రజల మరియు పంచాయతీ వారి భాగస్వామ్యం తో చేయాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చైతన్య గారు చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్, డాక్టర్ హారిక, యం.సి.హెచ్.అండ్ అపిడమిక్ వైద్యాధికారి డాక్టర్ సచిన్ గారు,హోమియో వైద్యాధికారి డాక్టర్ పూజ గారు.సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మ రావు గారు,సూపర్ వైజర్ స్టాఫ్ కనక దుర్గ,రామ్ ప్రసాద్ గారు మరియు ఆరోగ్య సిబ్బంది,ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పెద్దల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన





పాలేరు , జూన్ 6 ( నిజం చెపుతాం న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టిన ఇందిరమ్మ ఇళ్లని ది. 06-06-2025న పాలేరు నియోజకవర్గం. ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో కొన్ని ఇండ్లకు శంకుస్థాపన చేయటం జరిగింది. అందులో భాగంగా గ్రామస్తులు వాళ్ల సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఎమ్మార్వో , రూరల్ ఎంపీడీఓ , రూరల్ ఎంపీవో ,గ్రామ సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు (పొంగులేటి అనుచరుడు) రమేష్ గునిగంటి, మాజీ సర్పంచ్ చిలివేరు బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పుగండ్ల ప్రసాద్, సీనియర్ నాయకులు గునిగంటి గాంధీ, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


# బడిబాట గ్రామసభ కార్యక్రమం..

**- పాఠశాల హెచ్ఎం సత్య దేవి**
**- పంచాయతీ కార్యదర్శి విజయ కుమార్,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కట్టుమల్లారం ప్రాథమిక పాఠశాల, గిరిజన సంక్షేమ%శీ% మణుగూరు మండల%శీ% పాఠశాలలో బడిబాట గ్రామ సభ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈ రోజు విద్యార్థుల తల్లిదండ్రులు, ఈ సంవత్సరం బడిలో చేరే 5ం చిల్డ్రన్ తల్లిదండ్రులు, పాఠశాల దాతలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి బడి బాట కార్యక్రమం లక్ష్యాలను , ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను చెప్పడం జరిగింది. పిల్లలను ప్రభుత్వ బడులలోనే చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని పాఠశాల హెచ్ ఎం పి సత్యదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరహరి , పంచాయతీ కార్యదర్శి విజయ కుమార్, గొందిగూడెం ఎస్ సి ఆర్ పి గాంధీ , తల్లిదండ్రులు, గ్రామస్తులు మడకం విజయలక్ష్మి,మడకం శ్రీను,సరోజినీ తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్




జూన్ 6 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని పడమటి నర్సాపురం గ్రామం నందు భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ హాజరైన ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మంగీలాల్ నాయక్ ఎమ్మార్వో జూలూరుపాడు మండల సీఐ ఇంద్రసేనారెడ్డి సబ్ఇన్స్పెక్టర్ రవి ప్రజాప్రతినిధులు రైతులు మరియు పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా సీడ్స్ ఫర్టిలైజర్ షాపులు

**- నాణ్యానికి బొమ్మ బొరుసు ఉన్నట్టే ప్రతి షాపులోనూ మంచివి నకిలీవి కూడా ఉంటున్నాయని రైతుల వాదన**
**- రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుంటున్న వ్యాపారులు**
**- నామమాత్రపు తనిఖీలతో సరి చేస్తున్న వ్యవసాయ అధికారులు**



జూన్ 6 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన ప్రాంతాల్లో (ఏజెన్సీలో) సీడ్ %డ% ఫెర్టిలైజర్ వ్యాపారం మూడు లక్షలు పెట్టుబడి,ఆరులక్షలు రాబడిగా అన్నట్లుగా ఉంది అందుకే జిల్లావ్యాప్తంగా విత్తనాలు, ఎరువులు,పురుగుమందుల షాపులు గల్లీకి ఐదారు చొప్పును పుట్టుకొస్తున్నాయి వానాకాలం సీజన్ మొదలుకావడంతో అన్నదాతలు స్థానికంగా ఉన్న సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులకు వెళ్లి పత్తి, మొక్కజొన్న,వరి విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్న షాపుల నిర్వాహకులు దిగుబడి బాగా వస్తుందంటూ పలు కంపెనీలు ఇచ్చే ఆఫర్లు,లాభాలు బాగా వస్తుందని విత్తనాలను అంటగడుతున్నారు దీనికితోడు పంటల తెగుళ్ల నివారణకు దుకాణాల నిర్వాహకులు రైతులకు ఇష్టమొచ్చిన బయోపెస్టిసైడ్స్, నకిలీఎరువులు అధిక ధరలకు విక్రయిస్తున్నారు కమీషన్ల కక్కుర్తిలోపల్లెల్లో అనధికారికంగా విత్తనాలు అమ్మేవారు కమీషన్ల కక్కుర్తిలో రైతులకు నకిలీ విత్తనాలను అంటగడతారు గత కొంతకాలంగా ఇదే పరిస్థితి ఉండి వరి విత్తనాల్లో కంకి బయటకు వచ్చే దశలో కానీ దాని స్వరూపం బయటపడదు మొక్కజొన్న,వేరుశెనగ పంట పూర్తయితే కానీ నకిలీ వల్ల జరిగిన నష్టం రైతుకు అర్థం కాదు ముఖ్యంగా పత్తి,వరి,మిరప,మొక్కజొన్న వంటి విత్తనాల్లో నాసిరకం హవా ఎక్కువగా కొనసాగు తోంది అందుకే విత్తనాలు కొన్న రైతులు కచ్చితంగా రసీదు,క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం అలవాటు చేసుకోవాలని వ్యవ సాయశాఖ అధికారులు హెచ్చరిస్తుంటారు

**డీలర్లకు కంపెనీల ఆఫర్లు...**

పలు సీడ్స్,పెస్టిసైడ్స్ కంపెనీలు డీలర్లకు విదేశీ టూర్లు,ప్రత్యేక ప్యాకేజీల ఆఫర్లు టార్గెట్ కంప్లీట్ చేస్తే ఇంత తగ్గింపు ధర మరియు టార్గెట్ పూర్తి చేస్తే ఇంత బంగారం ప్రైజ్ మరియు రకరకాల ఆఫర్లు ఇస్తుండడంతో ఆ కంపెనీలకు చెందిన విత్తనాలు, పెస్టిసైడ్స్‌ను రైతులకు మాయమాటలు చెప్పి విక్రయిస్తున్నారు ఎక్కువగా టార్గెట్లు పూర్తిచేసిన డీలర్లను జల్సాల కోసం పలు కంపెనీలు టూర్లకు పంపిస్తున్నాయి కానీ నకిలీ విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు మాత్రం పంట దిగుబడిరాక తీవ్రంగా నష్టపోతున్నారు ఈ క్రమంలో అప్పులు ఎక్కువై ఆత్మహత్యకు పాల్పడుతున్న సందర్భాలూ ఉన్నాయి-

**రైతులుఇవి తప్పనిసరిగా తెలుసు కోవాలి...**

లైసెన్స్ ఉన్న అధీకృత దుకాణాల్లోనే విత్తనాలను కొనుగోలు చేయాలి విత్తన మొలకశాతం సరిగా ఉందో లేదో చూసు కోవాలి విత్తన ప్యాకెట్లపై లాట్ నంబర్, ప్యాకింగ్ తేదీ,లేబుల్ తదితరాలను పరిశీలిస్తూ ఉండాలి కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు తప్పనిసరిగా తీసు కోవాలి విత్తన ప్యాకెట్లపై క్యూఆర్ కోడ్ ఉంటుంది దాన్ని మొబైల్ స్కాన్ చేస్తే విత్తనాలకు సంబంధించిన పూర్తి వివరాలు అనేవి ఆన్లైన్లో ప్రత్యక్షం అవు తాయి నాటే కంటే ముందే కొన్ని విత్తనాలు తీసుకొని మొలక శాతం పరీక్షించి చుచుకోవాలి ముఖ్యంగా విత్తన సంచులు,రసీదులను భద్రపరుచుకోవడం మంచిది తెలిసిన షాపులో విత్తనాలు కొంటే ఇంకా మంచిది.

# డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంపు

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాణి లింగారెడ్డి:**





వేములవాడ, జూన్ 6, (నిజం చెపుతాం):హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంపులో భాగంగా శుక్రవారం ముగింపు కార్యక్రమం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరిగిన ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు రాజన్న జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాణి లింగారెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోచ్ డి. శ్రీనివాస్ రెడ్డి గార్లు పాల్గొని సమ్మర్ క్యాంప్ లో పాల్గొన్న ప్లేయర్స్ కి సర్టిఫికెట్స్ అందచేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో క్యాంపు నిర్వహించిన కరీంనగర్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ (కెడిసిఎ) ప్రతినిధులు అధ్యక్షుడు వి. ఆగం రావ్, ఉపాధ్యక్షుడు, కె.మహేందర్ గౌడ్, పి. మనోహర్ రావు, సెక్రెటరీ ఎం. మురళీధర్ కు రాజన్న సిరిసిల్ల జిల్లా తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో క్యాంపు ఇంచార్జ్ లు పెద్ది రాజు, డి శ్రీకాంత్ రెడ్డి, ఎ. రాజు, ఎం. నవీన్ పటేల్, పి. నిఖిల్ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడాకారులు, సీనియర్ క్రీడాకారుల పాల్గొన్నారు.

# జూన్ 8వ తేదీన ఆదివారం వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో ఉచిత కోడెల పంపిణీ

**- కోడెల కొరకు ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



వేములవాడ, జూన్ 6(నిజం చెపుతాం)ఈ నెల 8వ తేదీన ఆదివారం వేములవాడ తిప్పాపూర్ లోనిగోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణను పరిశీలించారు. అనారోగ్యానికి గురైన కోడెలకు అందిస్తున్న చికిత్స పై వైద్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. గోశాల ఆవరణలో పొడైన , నిరుపయోగంగా ఉన్న ఎండు గడ్డి మొత్తం తొలగించాలని అధికారులను ఆదేశించారు. గోశాలలోని పెద్ద కోడెల ద్వారా గాయాలపాలైన చిన్న కోడెల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రక్తస్రావాన్ని శుభ్రం చేస్తూ అయోడిన్ ఇతర మెడిసిన్లు అందజేయాలని ఆదేశించారు.క్రిటికల్ కండిషన్ లో ఐదు కోడెలుగోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న 17 కోడెల లో ఐదు జీవాల పరిస్థితి క్రిటికల్ కండిషన్లోహూ న్నాయని పశు వైద్యాధికారులు తెలిపారు. వాటికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన రైతులు ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ గాని ఆఫ్లైన్లో స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రజలు, రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ కొజూం://జీయభులభులుఅయీ.వశీ.శ్రీ.శీ.వశ్రీఖులక్షుభులు.ఫ్లశీఙ.అఅ %/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. జియో ట్యాగింగ్, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- చింతల్ ఠానం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది**



వేములవాడ జూన్ 6 (నిజం చెపుతాం)వేములవాడ అర్బన్ మండలం చింతల్టన గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు.లబ్దిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో మంజూరి అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మించాలని నిర్ణయించిందని తెలిపారు.గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.మంజూరైన లబ్దిదారులు సొంత ఇంటి కల నెరవేరబోతున్నందుకు సంతోషంగా ఇంటి నిర్మాణాలు చేపట్టారని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు పథకం పేదోడికి గొప్ప వరం లాంటిదనీ ఇల్లు లేని వారికి ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. లబ్దిదారులు అందరు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టి స్వంత ఇంటి కల సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు.లబ్దిదారులు మాట్లాడుతూగతంలో ఇందిరమ్మ కాలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, గత పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం డబులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని వాపోయారు.మళ్లీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో నేడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో సొంత ఇల్లు ఉందన్న సంతృప్తి కలుగుతోందన్నారు.

# పలు కార్యాక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు





తంగళ్లపల్లి, జూన్ 6, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని ఇందిరమ్మకాలని, జిల్లెల్ల గ్రామాలలో పలు కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది. జిల్లెల్లలో పెద్దమ్మ దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకొని, ఇందిరమ్మ కాలనీ, జిల్లెల్ల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజలో పాల్గొని అనంతరం జిల్లెల్ల గ్రామానికి చెందిన తొటి తిరుపతి 60వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నర్ర బాలరెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణంగా బాధపడుతున్న ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమములో భాగంగా మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్ బాలు, శ్రీనివాస్ రెడ్డి, గడ్డం మధుకర్, జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి, అసరి బాలరాజు, మనోజ్, ఉమేష్, తిరుపతి గౌడ్, నర్సయ్య, సలీం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు యారన్ సబ్సిడీ డబ్బులను వెంటనే అందించాలి

**- కార్మికులకు నిరంతరం ఉపాధితో పాటు మెరుగైన వేతనాలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలి:**
**- సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ:**




తంగళ్లపల్లి, జూన్ 6, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం టెక్స్ టైల్స్ పార్క్ లో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం ఏర్పాటు చేసి కార్మికులకు రావలసిన యారన్ సబ్సిడీ, ఉపాధి, ఇతర సమస్యలపై చర్చించడం జరిగింది. సమావేశం అనంతరం శుక్రవారం సిరిసిల్లకు చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్.వి. రావు వస్తున్నందున టెక్స్టైల్ పార్కు కార్మికుల సమస్యలపై కలిసి మాట్లాడి లెటర్ ఇస్తామని ఫోన్ చేసి తెలుపగా టెక్స్టైల్ పార్కు ఆఫీస్ కు ఆయన రావడం జరిగింది వారిని కలిసి టెక్స్టైల్ పార్కులో కార్మికులకు రావాల్సిన యారన్ సబ్సిడీ తొందరగా అందించాలని, అదే విధంగా కార్మికుల ఉపాధి కోసం ఏర్పాటు చేసిన టెక్స్టైల్ పార్కులో కార్మికులకు నిరంతరం ఉపాధితో మెరుగైన వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సమస్యలను వారికి తెలియజేసి లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్స్టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్, మామిడాల శ్రీనివాస్, రాచర్ల వేణు, పులి రమేష్ , కందికట్ల శ్రీనివాస్, వెంకటేష్ టెక్స్టైల్ పార్క్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి రాజన్న ఆలయ ఆదాయం మీద ఉన్న శ్రద్ధ.. కోడెల సంరక్షణ మీద లేకపోవడం బాధాకరం

**- బిజెపి రాష్ట్ర నేత ప్రతాప రామకృష్ణ**



వేములవాడ జూన్ 6 (నిజం చెపుతాం)ప్రభుత్వా నికి ఆదాయం మీద ఉన్న శ్రద్ధ చిత్తశుద్ధి రాజన్న కోడెల సంరక్షణ మీద లేకపోవడం బాధాకరమని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రామకృష్ణ అన్నారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ గోశాలను బిజెపి నాయకులతో కలిసి వారు శుక్రవారం సందర్శించారు. గోశాల పరిస్థితులు చూస్తుంటే హృదయ విదారకంగా ఉందన్నారు. కోడెలకు సమయానికి మేత వేయకపోవడం, చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని కోడెలను ఒకే షెడ్ లో ఉంచడం వలన ఇబ్బందులకు గురై మృత్యువాత పడుతున్నాయని మండిపడ్డారు. వారం 10 రోజులలో గోశాల పరిస్థితుల్ని చక్కదిద్దకపోతే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని

# దేశ భక్తి పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఆపరేషన్ సిందూర్ థీమ్ తో పుట్టినరోజు వేడుకలు






వేములవాడ జూన్ 6 (నిజం చెపుతాం)భారత్ పాకిస్తాన్ పై చేసిన యుద్ధంలో భాగంగా ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడి చేశారు.పిల్లలలో దేశ భక్తి పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఆపరేషన్ సిందూర్ థీమ్ తో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. వేములవాడ పట్టణానికి చెందిన కూనవేణి రాజశేఖర్ రచనశ్రీ కుమారుడు శ్రీయన్ రిషిత్ పుట్టినరోజు వేడుకను ఆపరేషన్ సింధూర్ పేరుతో యుద్ధం చేసిన వైమానిక దళం డ్రెస్సులతో ఎయిర్ జెట్ కేక్ తో వేడుకలు నిర్వహించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ వినూత్న పుట్టినరోజు వేడుకను చూసిన పట్టణ ప్రజలు శ్రీయన్ రిషిత్ ను ప్రశంసించారు.

# వివాహా రిసెప్షన్‌లో పాల్గొన్న రావుల...

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 06 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో వీపన గంట్ల గ్రామం మాజీ సర్పంచ్, మరియు నమస్తే తెలంగాణ పత్రిక జిల్లా స్టాపర్ వంగూరు నరసింహారెడ్డి వంగూరు అనురాధ గార్ల కుమారుడు చిరంజీవి చందన్ కుమార్ రెడ్డి మరియు చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి శ్రీహర్షిత ల వివాహా రిసెప్షన్ నేడు మధ్యాహ్నం పద్మావతి శ్రీనివాస కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది ఇట్టి వివాహ రిసెప్షన్ కు మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వది, వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు, వారితో పాటు నాయకులు నందిమల్ల అశోక్,ఎ. గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పలుస రమేష్ గౌడ్, పి. విశ్వేశ్వర్, ఉంగ్లం తిరుమల్, గులాం ఖాదర్ ఖాన్, ఎర్ర శ్రీనివాసులు, వేణు రెడ్డి,సయ్యద్ ముదసర్,యుగంధర్ రెడ్డి,



సూర్యవంశం గిరి,సునిల్ వాల్మీకి, చిట్యాల రాము, మహమ్మద్ వహీద్, అమరేందర్, కొత్తకోట బాలయ్య నాయుడు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టిడిపి గౌస్ తదితరులు వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

# రెవెన్యూ సదస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 06 (నిజం చెపుతాం)శుక్రవారం మాదాపూర్ మండలంలోని దంతనూరు గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చారని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకే గ్రామంలో ఉంటారు కాబట్టి ప్రజలు తమ భూ సమస్యలు ఏమున్నా నిర్ణిత ప్రొఫార్మలో పూరించి అధికారులకు ఇవ్వాలని సూచించారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్, సాదాబైనామా వంటి సమస్యలకు నోటీసులు జారి చేసి పంచనామ అనంతరం పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పై దరఖాస్తు నింపడానికి ఇబ్బంది ఉన్న వారికి సహాయం చేసేందుకు జూనియర్ అసిస్టెంట్ లను పెట్టడం జరిగిందని, వారి సహకారం పొందాలని సూచించారు. భూ సమస్యలకు సంబంధించిన సమస్యలు భూ భారతి రెవెన్యూ సదస్సులలో పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలను సూచించారు.

# వివాహానికి హాజరైన రావుల...





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 06 (నిజం చెపుతాం) పెబ్బేరు మండలంలోని పాత పల్లి గ్రామంలో కార్యకర్త ముత్త శేషయ్య కుమారుని వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు పెబ్బేరు మండల ప్రెసిడెంట్, టౌన్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటేష్, ఉగ్గమ్ తిరుమల్, కర్రే స్వామి, ఎల్లారెడ్డి, సందీప్ రెడ్డి, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్ద ఎత్తులో మెగా యోగ కార్యక్రమానికి సన్న హాలు సిద్ధం

కాకినాడ జూన్ 6 (నిజం ప్రతినిధి): నేడే మెగా యోగా డే కాకినాడ 2 వ టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు ఒక కిలో మీటర్ టైటాన్ షోరూం వరకు 5 వేల నుండి 6 వేల మంది ఉపాధ్యాయు లతో ఉదయం 6.30 గంటల నుండి 9.00 గంటల వరకు పెద్దఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. యోగాంధ్ర 2025 కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 7న 5 వేల నుండి 6 వేల మంది ఉపాధ్యాయులతో ఉదయం 6.30 గంటల నుండి 9.00 గంటల వరకు కాకినాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు టైటాన్ షోరూం వరకు ఒక కిలో మీటర్ మేర ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. మెగా యోగ డే నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నెల ఆరో తేదీ శుక్రవారం రాత్రి 8.00 గంటల నుండి 7 వ తేదీ ఉదయం 10.00 గంటల వరకు మెయిన్ రోడ్డు ట్రాఫిక్ ను నిలుపుదల చేయడం , ప్రత్యామ్నాయ రోడ్లలో వాహనాలను మళ్లించడం పై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులకు, దుకాణాల యజమానులకు ముందుగానే సమాచారం అందించడం జరిగిందని , సాధారణ ప్రజలకు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని పోలీస్ శాఖను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశించారు. జిల్లా ప్రజలకు ఆరోగ్యవంత మైన జీవనశైలి పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు శనివారం ఉదయం 6.30 గంటల నుంచి 9.00 గంటల వరకు ప్రత్యేక యోగా



కార్యక్రమాన్ని నిర్వహించడం రుగుతుందన్నారు. ఈ యోగా కార్యక్రమం కాకినాడ మెయిన్ రోడ్డు 2 వ టౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు టైటాన్ షోరూం వరకు ఒక కిలో మీటర్ మేర 5 వేల నుండి 6 వేల మందితో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా యోగాంధ్ర 2025 కార్యక్రమం ఈ రోజు శనివారం సూర్య కళామందిర్ లో 200 నుండి 300 మందితో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో 300 నుండి 400 మందితో ఈ రోజు శనివారం ఉదయం 6.30 గంటల నుంచి 9.00 గంటల వరకు ప్రత్యేక యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు సులభంగా చేయగల యోగా ఆసనాలు, శ్వాస పద్ధతులను నేర్పిస్తా రన్నారు. ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు , జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

# దోమల నివారణకు పకడ్బందీగా కార్యాచరణ





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 06 (నిజం చెపుతాం)డ్రై డే ఫ్రై డే లో భాగంగా శుక్రవారం ఉదయాన్నే కొత్తకోట మున్సిపాలిటీలోని 4వ వార్డు, 11వ వార్డు, మదనపూర్ మండలోని దంతనూరు గ్రామంలో కలెక్టర్ సందర్శించారు. డ్రై డే పాటిస్తున్న విధానాలను, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తీరును పరిశీలించారు. గత సంవత్సరం ఎక్కడైతే డెంగ్యూ, చికన్ గునియా కేసులు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో తిరిగి దోమలు ప్రబలి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉ ంటుందని హెచ్చరించారు. ఇలాంటి ప్రాంతాల్లో ఇప్పటి నుంచే పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందన్నారు.ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి ఇంటి పరిసరాల్లో, ఇంటి పై కప్పు పై ఎక్కడ నిలువ నీరు ఆగకుండా నీరు పారవేయాలనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పాత టైర్లు, పాత బకెట్లు, సీసా మూతలు,మూతల్లేని ట్యాంకుల్లో నిలువ నీరు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరికైనా జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షల్లు చేయించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. క్రమం తప్పకుండా ఫీవర్ సర్వే చేయాలని ఆశా కార్యకర్తలను ఆదేశించారు.డెంగ్యూ , చికెన్ గునియా కేసులు నమోదు కాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# త్యాగం, క్షమకు కట్టుబడి ప్రతి ఒక్కరూ తమలోని స్వార్థాన్ని త్యజించాలన్నదే బక్రీద్ ప్రధానోద్దేశం

## - మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) జూన్: 06 నియోజకవర్గంలోని ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు : ప్రత్తిపాటి "పరమపవిత్రమైన 'రంజాన్' తర్వాత ముస్లింలకు మరో ముఖ్యమైన పండగ బక్రీద్. త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పండగను ముస్లిం సోదర, సోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ పండుగలో భాగంగా మరణించిన తమ పూర్వీకులు, పెద్దలకు ఇష్టమైన కానుకలు సమర్పించి వారిని స్మరించుకుంటారు. మానవజీవితంలో త్యాగానికి ఉన్న విశిష్టతను చాటిచెప్పడమే బక్రీద్ పండుగ ప్రధానోద్దేశం. త్యాగం, క్షమకు కట్టుబడి ప్రతిఒక్కరూ తమలోని స్వార్థాన్ని త్యజించాలని చెప్పడమే ఈ పండుగలోని పరమార్థం. అటువంటి గొప్ప పండుగను నియోజకవర్గంలోని ముస్లింలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. రాగద్వేషాలకు, తారతమ్యాలకు అతీతంగా ప్రతి ముస్లిం అల్లాహ్ ఆదేశాలకు బద్ధుడై జీవించాలన్నదే బక్రీద్ తెలిపే మరో గొప్ప సందేశం.



బక్రీద్ ను 'ఈద్ ఉల్ జుహా' అని కూడా పిలుస్తారు. ఇస్లాంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను ముస్లింలు ఈ నెలలోనే ప్రారంభించడం మరో విశేషం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం పెంచండి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 06 (నిజం చెపుతాం)జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో విద్యా శాఖ, వైద్య శాఖ, సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో బడి బాట కార్యక్రమం పై సమన్వయ సమావేశం నిర్వహించారు.జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, ఏ.ఎన్.యం, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు సమన్వయంతో పని చేసి ఇంటింటికి తిరుగుతూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచాలని ఆదేశించారు.జిల్లాలో చాలా మంది పేద ప్రజలు ఉ న్నారని, కేవలం విద్య ద్వారా నే తమ తలరాతలు మారుతాయనే ఉ ద్దేశ్యంతో అప్పులు చేసి తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారని అన్నారు. వాస్తవంగా ప్రైవేట్ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయుల కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు చాలా నైపుణ్యవంతులు ఉంటారని, ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకిత భావంతో బోధించకపోవడం వల్ల పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ



పాఠశాలల పై నమ్మకం కలగటం లేదన్నారు. ఇప్పుడు అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, ఉ పాధ్యాయుల నియామకాలు సైతం జరిగినందున ఇక తల్లిదండ్రుల నమ్మకాన్ని సాధించి నమోదు శాతం గణనీయంగా పెంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, మండల విద్యాధికారులు క్లస్టర్ హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో గో వధ నిషేధం, శిక్షార్హం

పిఠాపురం కాంసెన్సీ (నిజాం రిపోర్టర్) జూన్ 6 ది. 07.06.2025 శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణా ఆవులు, ఆవు దూడలు వధపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ నిషేధిత ఆదేశాలు జారిచేసినదని ఈవిషయమై పోలీస్ శాఖ పర్యవేక్షణ కఠినతరం చేసిందని, నిషేదాజ్ఞలు తెలియజేసారు.బహిరంగ ప్రదేశాలలో గోవధ నేరము, శిక్షార్హం అని తెలియచేశారు.బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని పశువుల అక్రమ రవాణా గోవధ వంటి చర్యలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రజలు పశువుల వధ నిషేధ చట్టాన్ని గౌరవించి జంతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని పిఠాపురం సీఐ కోరినారు.




# అమెరికన్ అణు రియాక్టర్లు - ప్రమాదంలో ప్రజా ప్రయోజనాలు

అణు ఇంధన రంగంలో అమెరికన్ ప్రైవేటు పెట్టుబడులకు మార్గం సుగమం చెయ్యడానికి వీలుగా మోడీ ప్రభుత్వం మన చట్టాలను సవరించేందుకు సిద్ధపడుతున్నదని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (మే 19), తదితర వార్తా పత్రికలు వెల్లడిచేశాయి. అణు ఇంధన ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన యంత్ర సాధనాల దిగుమతులతో పాటు ప్రతిపాదిత ప్లాంట్ల యాజమాన్య హక్కుల విషయమై కూడా చట్టాలలో మార్పులు తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని వార్తా మాధ్యమాలు వివరించాయి. అణు ప్రమాదాలు సంభవిస్తే పౌర నష్టాలను భరించడానికి ఉద్దేశించిన 2010 నాటి చట్టం, అణు ఇంధన శక్తి చట్టం-1962లో సర్కారు వారు సవరణలు తీసుకు రానున్నారని ఆ వార్తా కథనాలు సూచిస్తున్నాయి. పార్లమెంట్‌ను ఉద్దేశించి నిర్మలా సీతారామన్ చేసిన బడ్జెట్ ప్రసంగంలో ఉదహరించినట్లు అణు ఇంధన రంగంలో ప్రైవేటు పెట్టుబడులు అవసరం అయ్యాయని, కొత్తగా నెలకొల్పనున్న చిన్న తరహా అణు రియాక్టర్ల కేంద్రాల (యస్.యం.ఆర్) యాజమాన్య హక్కులు ప్రైవేట్ సంస్థలకు దఖలు పరచడానికి అనువుగా 1962 నాటి అణు ఇంధన శక్తి చట్టాన్ని కూడా మోడీ సర్కారు సవరించే అవకాశం ఉన్నదని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక నివేదించింది. అణు ఇంధనానికి సంబంధించిన రెండు చట్టాలలో తీసుకురానున్న సవరణలు ఎవరికి ప్రయోజనం కలిగిస్తాయన్న ప్రశ్నతో పాటు అణుశక్తి కేంద్రాల స్థాపనలో మన దేశానికి లేని, అమెరికా దగ్గర ఉన్న ప్రత్యేకమైన నైపుణ్యం ఏమిటని కూడా మనం ప్రశ్నించాలి. అణుశక్తి ఉత్పత్తిలో అమెరికన్ ప్రైవేటు కంపెనీలు ఈ మధ్య కాలంలో సాధించిన మనం ఎరుగని ప్రత్యేక ప్రగతి ఏమన్నా ఉ న్నదా? ఉంటే తప్పకుండా మనం అలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి మన పౌర నష్టాల పరిహార చట్టాన్ని పలుచన చేస్తున్నాం అన్నా%ొ%దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఈ నాటి వరకు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అణు ఇంధన రంగాన్ని ప్రైవేటు యాజమాన్యానికి

# వాకలపుడి అక్షయపాత్ర ఫౌండేషన్ వంటశాలకు భూమిపూజ





కాకినాడ, జూన్ 6 (నిజం ప్రతినిధి): శుక్రవారం కాకినాడ రూరల్ మండలం వాకలపూడి వరలక్ష్మి నగర్ నందు అక్షయపాత్ర ఫౌండేషన్ రెండో దశ కేంద్రీకృత వంటశాలకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, అక్షయపాత్ర ప్రెసిడెంట్, హరే కృష్ణ మూమెంట్ ఇండియా, సత్య గౌర చంద్ర దాస, ఓఎన్‌జీసీ సీజీఎం ప్రభల్ సేన్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సర్వీస్ మేనేజర్ రజత్ మల్హోత్రా సంజయ్ లాల్, ఓఎన్‌జీసీ, ఢిల్లీ సీజీఎం పీవీవీ సత్యనారాయణ మూర్తి తదితరులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అక్షయపాత్ర ఫౌండేషన్ రెండో దశ కేంద్రీకృత వంటశాల శంఖుస్థాపన కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం కార్యక్రమం ద్వారా పౌష్టికాహారాన్ని సమర్థవంతంగా అందించేందుకు సీఎస్ఆర్ నిధులు రూ. 18.2 కోట్లతో రెండో దశ వంటశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ వంటశాల ఐఎస్ఓ ప్రమాణాలతో నిర్మించడం జరుగుతుందని రోజుకు మూడు గంటలలో 25 వేల మందికి భోజనాలు తయారు చేసేందుకు వీలుగా దీని నిర్మాణం చేపట్టనున్నారని జిల్లా కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో నిస్కించన భక్త దాస ప్రాంతీయ అధ్యక్షుడు %-% అక్షయపాత్ర ఫౌండేషన్,(ఉత్తర ఆంధ్ర క్లస్టర్: విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం %d% తూర్పు గోదావరి స్వచ్ఛంద కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.



# పేట అభివృద్ధికి ప్రత్తిపాటి పుల్లారావు కృషి..

**- మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)జూన్: 06చిలకలూరిపేట పురపాలక సంఘం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, తన చాంబర్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయిందని, ఈ కాలంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నియోజకవర్గ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం...

సాగర్ నుండి చిలకలూరిపేట మంచినీటి చెరువుకు నేరుగా పైప్‌లైన్ వేయించడం చాలా గొప్ప విషయమని, ఈ విషయంలో ప్రత్తిపాటి పుల్లారావుకు మున్సిపల్ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. గత సంవత్సర కాలంగా, కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి పురపాలక సంఘంలో పారిశుద్ధ్యం మరియు తాగునీటి విషయంలో చాలా కట్టుదిట్టంగా వ్యవహరించడం గొప్ప విషయమని ఆయన అన్నారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించే వారిని తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు ఇవ్వడం కూడా ప్రశంసనీయం అని చైర్మన్ పేర్కొన్నారు.

## మంచినీటి చెరువులు నిండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం...

నిన్నటితో ఒక చెరువు పూర్తిగా నిండిందని, ఈరోజు మరొక చెరువు నిండుతుందని, రానున్న నాలుగు నెలల పాటు చిలకలూరిపేట ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కృషి చేశారని షేక్ రఫాని తెలియజేశారు.

## అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు....

నూతన రోడ్లు మరియు రోడ్ల మరమ్మత్తుల కోసం రూ. 2 కోట్లు, అలాగే టీడీఎల్ స్కీమ్ కింద రూ. 4 కోట్లు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్తిపాటి పుల్లారావు తీసుకొచ్చారని చైర్మన్ తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం మాత్రమే కాకుండా, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రత్తిపాటి పుల్లారావుకు ధన్యవాదాలు తెలియజేశారు. చివరగా, టెండర్లు పిలిచిన పనులన్నీ ఈ కౌన్సిల్‌లోనే పూర్తయ్యే విధంగా చూడాలని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావును విజ్ఞప్తి చేశారు.

## 116 కోట్లతో 38 కిలోమీటర్ల పైప్ లైన్ ని తీసుకువచ్చిన ఘనత ప్రత్తిపాటి పుల్లారావుకే దక్కుతుంది....కౌన్సిలర్ కునల ప్రమీల...

చిలకలూరిపేట పురపాలక సంఘంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో జరిగిన మీడియా సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ కునల ప్రమీల మాట్లాడుతూ, చిలకలూరిపేట ప్రజల దాహార్తిని తీర్చడంలో మాజీ మంత్రి, ప్రస్తుత శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చూపిన నిబద్ధతను ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ₹116 కోట్లతో 38 కిలోమీటర్ల పైప్‌లైన్‌తో శాశ్వత పరిష్కారం చూపించిన ఘనత ప్రత్తిపాటి పుల్లారావుకే దక్కుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో కూడా చిలకలూరిపేట అభివృద్ధిలో పుల్లారావు ప్రముఖ పాత్ర పోషించారని, ఆయన నాయకత్వంలో పట్టణం అభివృద్ధి పథంలో వేగంగా పయనించిందని ప్రమీల పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే నాయకుడిని ఎన్నుకోవడం ప్రజలకు అదృష్టమని ఆమె అన్నారు. చిలకలూరిపేట ప్రజల దాహార్తిని తీర్చడంలో కౌన్సిలర్ ప్రమీల ధన్యవాదాలు తెలిపారు.



## ఆరోగ్యశాఖ ద్వారా 10 కోట్ల రూపాయలు అభివృద్ధికి మంజూరు చేయించిన ఘనత ప్రతిపాటిదే...

## పదో వార్డ్ కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి....

చిలకలూరిపేటలో 100 పడకల ఆసుపత్రిని తీసుకురావడంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కీలక పాత్ర పోషించారని పదవ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన అభివృద్ధిని ఆ దిశగా అడుగులు వేసే నాయకుడు ప్రత్తిపాటి అని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిని పట్టించుకోలేదని, కరోనా సమయంలో కేవలం వినియోగించుకొని ఆ తర్వాత డస్ట్‌బిన్‌లా పక్కన పడేశారని మౌలాలి ఆరోపించారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆసుపత్రిని పదిసార్లు సందర్శించి, అవసరమైన సదుపాయాలను గుర్తించారని తెలిపారు. ఆరోగ్య శాఖ నుండి రూ. 10 కోట్లు తీసుకొచ్చి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. ప్రత్తిపాటి పుల్లారావు చేసిన ఈ కృషికి చిలకలూరిపేట ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానని పదవ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ లక్ష్మీ తిరుమల, కౌన్సిలర్ జంగా సుజాత, పార్టీలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రమాదంలో ప్రజా ప్రయోజనాలు

అణు ఇంధన రంగంలో అమెరికన్ ప్రైవేటు పెట్టుబడులకు మార్గం సుగమం చెయ్యడానికి వీలుగా మోడీ ప్రభుత్వం మన చట్టాలను సవరించేందుకు సిద్ధపడుతున్నదని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (మే 19), తదితర వార్తా పత్రికలు వెల్లడిచేశాయి. అణు ఇంధన ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన యంత్ర సాధనాల దిగుమతులతో పాటు ప్రతిపాదిత ప్లాంట్ల యాజమాన్య హక్కుల విషయమై కూడా చట్టాలలో మార్పులు తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని వార్తా మాధ్యమాలు వివరించాయి. అణు ప్రమాదాలు సంభవిస్తే పౌర నష్టాలను భరించడానికి ఉద్దేశించిన 2010 నాటి చట్టం, అణు ఇంధన శక్తి చట్టం-1962లో సర్కారు వారు సవరణలు తీసుకు రానున్నారని ఆ వార్తా కథనాలు సూచిస్తున్నాయి. పార్లమెంట్‌ను ఉద్దేశించి నిర్మలా సీతారామన్ చేసిన బడ్జెట్ ప్రసంగంలో ఉదహరించినట్టు అణు ఇంధన రంగంలో ప్రైవేటు పెట్టుబడులు అవసరం అయ్యాయని, కొత్తగా నెలకొల్పనున్న చిన్న తరహా అణు రియాక్టర్ల కేంద్రాల (ఎస్.యం.ఆర్) యాజమాన్య హక్కులు ప్రైవేట్ సంస్థలకు దఖలు పరచడానికి అనువుగా 1962 నాటి అణు ఇంధన శక్తి చట్టాన్ని కూడా మోడీ సర్కారు సవరించే అవకాశం ఉన్నదని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక నివేదించింది. అణు ఇంధనానికి సంబంధించిన రెండు చట్టాలలో తీసుకురానున్న సవరణలు ఎవరికి ప్రయోజనం కలిగిస్తాయన్న ప్రశ్నతో పాటు అణుశక్తి కేంద్రాల స్థాపనలో మన దేశానికి లేని, అమెరికా దగ్గర ఉన్న ప్రత్యేకమైన నైపుణ్యం ఏమిటని కూడా మనం ప్రశ్నించాలి. అణుశక్తి ఉత్పత్తిలో అమెరికన్ ప్రైవేటు కంపెనీలు ఈ మధ్య కాలంలో సాధించిన మనం ఎరుగని ప్రత్యేక ప్రగతి ఏమన్నా ఉన్నదా? ఉంటే తప్పకుండా మనం అలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి మన పౌర సమాజం పరిహార చట్టాన్ని పలుచన చేస్తున్నాం అన్నా%'%దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఈ నాటి వరకు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అణు ఇంధన రంగాన్ని ప్రైవేటు యాజమాన్యానికి అప్పగిస్తున్నాం అన్నా అర్థం ఉండేదేమో. అలాంటి అవకాశాలు ఏమీ లేకుండానే మనం అమెరికన్ ప్రైవేట్ వ్యాపార ప్రయోజనాల కోసం ఇంత ఉదారంగా మినహాయింపులు ఇవ్వడానికి దేనికి తహతహలాడుతున్నాం? ప్రజా ప్రయోజనాలకు, భద్రతకు నికరమైన రక్షణ కల్పించే చర్యలు చేపట్టకుండా హానికరమైన ఉత్పత్తుల తయారీకి ప్రైవేటు పరిశ్రమలకు అనుమతి ఇచ్చిన మూలంగా చవిచూసిన దారుణ పర్యవసానాలు ఏమిటో భోపాల్ విష వాయువుల ప్రమాదానంతరం మనం అనుభవించాం. చెర్నోబిల్ (రష్యా), ఫుకుషిమా (జపాన్) అణు కేంద్రాలలో ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆ ప్రమాద తీవ్రత భోపాల్ విష వాయు ఉదంతం మాదిరి స్థానికానికే పరిమితం కాకుండా జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా పెను ప్రభావం చూపిస్తాయి.

# అప్రమత్తతతో సైబర్ నేరాల అదుపు...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ మేడం బ్యూరో( రామరాజు) జూన్ 6: -సైబర్ నేరాలు, మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ సూచించారు.ఇటీవల మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్ ఉపయోగించి సుమారు రూ. 9 కోట్ల సైబర్ నేరాలకు పాల్పడిన ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశామని వివరించారు.కాకినాడ మరియు సామర్లకోట ప్రాంతాల్లో సుమారు 50 మంది వరకు సైబర్ నేరాల బాధితులు ఉన్నట్లు,కర్నాటక బ్యాంకు,హెచ్డీఎఫ్సీ,ఐడిబిఐ, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు లలో ఇప్పటికి 48 అకౌంట్లు గుర్తించామన్నారు.మొత్తం 48 ఎకౌంట్లో సుమారు 9 కోట్ల రూపాయల నగదు అక్రమ లావాదేవీలు జరిగినట్లుగా గుర్తించడమైనదని తెలిపారు.బెంగళూరు దుబాయ్ కేంద్రాలుగా ఈ సైబర్ నేర కార్యకలాపాలు జరిపినట్లు నిర్ధారణ అయిందన్నారు. సైబర్ నేరం కేసుపై కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో కేసు వివరాలు వెల్లడించారు. కాకినాడ సాంబమూర్తి నగర్ కు చెందిన కర్రా లోవకృష్ణ అనే అతను తన స్నేహితుల ద్వారా పరిచయమైన నగరు సతీష్ చంద్ర అనే సతీష్ ద్వారా జనవరి 31న కాకినాడ 1వ పట్టణ లా %d% ఆర్డర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కర్ణాటక బ్యాంకులో అకౌంట్స్ ఓపెన్ చేయించినట్లు, బ్యాంకు ఎకౌంటు ఓపెన్ చేస్తే ఎకౌంటు ద్వారా లోన్లు ఇప్పిస్తానని, ప్రతినెల ఐదువేల రూపాయలు ఇప్పిస్తానని అతని స్నేహితులకు బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయించినట్లు, తనకు బ్యాంకు ఎకౌంటు పై సరియైన అవగాహన లేనందున బ్యాంక్ పాస్ బుక్, ఏటీఎం కార్డ్,సెల్ సిమ్ కార్డ్, చెక్ బుక్ ఒక కిట్టుగా భావించి అతనికి ఇచ్చినట్లు మరియు తన స్నేహితులు కూడా అదే విధంగా ఇచ్చినట్లు కొన్ని రోజులు గడిచిన పిదప అతనిని ఎన్నిసార్లు అడిగినా లోన్లు రావడం లేదు మరియు డబ్బులు కూడా ఇవ్వనందున అనుమానంపై సతీష్ చంద్రను అడగగా సరైన సమాధానం చెప్పనందున కర్ణాటక బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా తన అకౌంట్ నందు సుమారు 50 లక్షల రూపాయల నగదు అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించి భయంతో సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కాకినాడ ఎస్డీపీవో మనీష్ దేవరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక టీమ్ లుగా కాకినాడ వన్ టౌన్ లాండ్ ఆర్డర్ సిఐ నాగ దుర్గ రావు, కాకినాడ క్రైమ్ సిఐ వి.కృష్ణ , పెద్దాపురం క్రైమ్ సీఐ ఆర్. అంకబాబులతో దర్యాప్తు చేశామన్నారు. డబ్బులు ఇస్తామని ఆశ చూపి, మీ పేరు మీద బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చెయ్యండి అని ఎవరైనా అడిగిన, డబ్బులకు ఆశపడి బ్యాంక్ అకౌంట్ లో చేయవద్దని తెలిపారు.ఈజీ మనీకి ఆశపడి, ఆ విధంగా ఓపెన్ చేసిన అకౌంట్లో పై సైబర్ నేరాలకు పాల్పడినట్లయితే, మీరు సైబర్ నేరాలకు పాల్పడిన వారిలో భాగస్వాములు అవుతారని హెచ్చరించారు.ప్రజలను ఎవరైనా వ్యక్తులు డబ్బులు ఇస్తామని మోసపూరిత మాటలు చెప్పి అకౌంట్స్ ఓపెన్ చేయమని గానీ లేదా బ్యాంక్ అకౌంట్ సమాచారాన్ని అడిగిన గాని ఇవ్వవద్దని, ఇలాంటివి మీ దృష్టికి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు.సైబర్ నేరాలకు పాల్పడితే జీవితం మొత్తం ప్రమాదంలో పడుతుందని తెలిపారు.మీ ఖాతా ఉపయోగించి అక్రమ లావాదేవీలు జరిగితే పోలీసులు ముందుగా మిమ్మల్ని విచారిస్తారన్నారు.సైబర్ నేరాలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, అవగాహన పెంచుకోవాలని కోరారు.కావున ప్రజలు సైబర్ నేరగాళ్ల మరియు మోసగాళ్ల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండి,పోలీసులు యొక్క సేవలు, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 వినియోగించుకోవాలని ఎస్పీ జి.బిందు మాధవ్ తెలియపరిచారు.



# కోలా హలంగా జరుగుతున్న మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్స్







**- ఆకట్టు కుంటున్న క్రీడా పోటీలు**
**- ఆకర్షించిన హెలీకాప్టర్ రైడ్**
**- భారీగా తరలి వస్తున్న ప్రజానీకం.**

మచిలీపట్నం,జూన్6,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి లో నిర్వహిస్తున్న బీచ్ ఫెస్టివల్స్ కోలాహలంగా జరుగుతోంది.రెండవ రోజు బీచ్ ఫెస్టివల్ ప్రారంభమైనప్పటి నుంచి మొదటి రోజు కంటే కూడా రెండవ రోజు ప్రజల తాకిడి కాస్త ఎక్కువయ్యింది.ప్రజలు భారీగా తరలి వస్తున్నారు. కొవిడ్ తరువాత ఇప్పటి వరకు బీచ్ ఫెస్టివల్స్ ను నిర్వహిస్తున్నారు.కొన్ని సంవత్సరాల తరువాత ఏర్పాటు చేయడంతో జిల్లా ప్రజలు కూడా ఉత్సాహంగా వున్నారు.పైగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉదంతంతో చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్నారు.అందులో భాగంగానే ఒక ప్రక్క ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేశారు.మరోపక్క ఆకర్షణీయంగా కనపడే విధంగా సముద్రపు జీవాల ఆకృతులను ఏర్పాటు చేసారు.అదేవిధంగా జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు.వందలాది మంది క్రీడా కారులు తరలి వచ్చారు.ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా క్రీడా పోటీలు జరుగుతున్నాయి.అదేవిధంగా 3వ జాతీయ స్థాయి సి కాయాకింగ్ పోటీలు ప్రథమంగా ఇక్కడ ప్రారంభించారు.పెద్ద సంఖ్యలో క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొంటున్నారు.అలాగే సాంప్రదాయమైన కబడ్డీ పోటీలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి.పురుషులు,మహిళల టీంలు పోటాపోటీగా ఆడుతున్నాయి.ప్రజలు సైతం ఆసక్తిగా పోటీలను తిలకిస్తున్నారు.అలాగే మరింత ఆకర్షణీయంగా బీచ్ ఫెస్టివల్స్ వుండే విధంగా హెలికాప్టర్ రైడ్ ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు.ప్రజలుచాలా ఇష్ట పడే ఆహార పదార్థాలు ఒకే చోట దొరుకుతే ఎలా వుంటుంది. అటువంటి ఏర్పాట్లు బీచ్ ఫెస్టివల్స్ లో ఉంచారు.ఇంకేముంది ప్రజలు ఎంతో ఇష్టంగా ఫుడ్ కోర్టుల వద్దకు వెళుతున్నారు.మరో రెండు రోజులపాటు ఈ పర్యాటక వేడుకలు జరగనున్నాయి.ఈ నెల 8వ తేదీతో బీచ్ ఫెస్టి వల్స్ ముగియనున్నాయి.